విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 సంచిక :97 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ గురువారం 27 ఆగస్టు 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్



- రోహింగ్యా, మైనార్టీ హక్కుల నివేదికపై తీవ్ర ఆగ్రహం!
- ఐక్యరాజ్యసమితి రిపోర్టులోని ఆరోపణల్ని ఖండించిన భారత విదేశాంగ శాఖ
- అది రాజకీయ ప్రేరేపిత రిపోర్ట్ అని ఆగ్రహం
- భారత్ అన్ని వర్గాల రక్షణకు కట్టుబడి ఉందని స్పష్టం
- కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్



- ఈ రద్దీ రూట్లలో 11 వేల కిలోమీటర్ల మేర 'ఫోర్ ట్రాక్' లైన్లు
- కేంద్రం మాస్టర్ ప్లాన్!
- దేశంలో హై-డెన్సిటీ రైల్వే నెట్‌వర్క్‌ను 4 లైన్లుగా విస్తరణ
- ప్రణాళికను సిద్ధం చేశామన్న రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
- భవిష్యత్తులో ప్రయాణికుల రద్దీ, గూడ్స్ రవాణా కు ఈ విస్తరణ కీలకమన్న మంత్రి



## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ

- మానవతాసాయం చేస్తామని హామీ
- నేపాల్‌లో మెరుపు వరదలు
- 105 మంది భారతీయులతో సహా 400 మంది మిస్సింగ్
- నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



## రాయలసీమకు జగన్ ఏం చేశారు?

- మంత్రి నిమ్మల సూటి ప్రశ్న
- ఐదేళ్లలో రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని మంత్రి నిమ్మల విమర్శ
- గొడ్డలి పార్టీ నేతకు ప్రాజెక్టులపై అవగాహన శూన్యమని ఎద్దేవా
- శ్రీశైలం, తుంగభద్ర, గోరుకల్లు మరమ్మతులను జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- సీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం జగన్ చేశారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాకే ప్రాజెక్టుల పనులు వేగవంతం అయ్యాయని వెల్లడి

అమరావతి

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఐదేళ్ల పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు చేసిందేమీ లేని జగన్, ఇప్పుడు నీటిపారుదల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహాన్ని జగన్ రాయలసీమకు చేశారని, ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని వ్యక్తి గొడ్డలి పార్టీ నాయకుడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "'రప్ప రప్ప' అంటూ పొట్టేళ్లను నరికినట్లు నరుకుతామని హెచ్చరికలు చేసే జగన్ నోటి నుంచి రాయలసీమ, ఇరిగేషన్ మాటలు రావడం హాస్యాస్పదం. తన ఐదేళ్ల పాలనలో శ్రీశైలం,

వివరాలు 2లో..

# ఇక రాష్ట్రమంతటా సంజీవని



- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- జనవరి 1 నుంచి ఏపీలో 'సంజీవని' ప్రాజెక్టు అమలు
- కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ
- ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం
- ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత
- కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ 'సంజీవని' ప్రాజెక్టును జనవరి 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుప్పం, చిత్తూరు నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఫలితాలు ఇవ్వడంతో, దీనిని రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సీఎంకు


వివరాలు 2లో..



## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!

- ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డు స్థాయిలో పతనం
- ఒక అమెరికా డాలర్‌కు 20 లక్షల రియాల్స్‌కు చేరిన విలువ
- అమెరికా ఆంక్షలు, యుద్ధం కారణంగా తీవ్రమైన సంక్షోభం
- ఆకాశాన్నంటిన ధరలతో సామాన్యుల అవస్థలు
- జీతాలకు, ఖర్చులకు పొంతన లేక ప్రజల ఇబ్బందులు

# ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు



- స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి.
- అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి
- సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది
- గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే.
- మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది
- 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ ప్రధాన రాజకీయ పార్టీల వ్యూహాలు ఆసక్తిని పెంచుతున్నాయి. అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఎన్నికలపై దృష్టి పెట్టాయి. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని నడుపుతున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లోనూ ఇదే సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీట్ల పంపకమే ఇప్పుడు కూటమి లో ప్రధాన అంశంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ బలాన్ని చాటుకున్న జనసేన, బీజేపీలు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను ఆశించడం సహజమే. అయితే నియోజకవర్గాలు, స్థానిక పరిస్థితులు, పార్టీకి ఉన్న బలం, అభ్యర్థుల సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించి టీడీపీతో కలిసి నిర్ణయం

వివరాలు 2లో..



## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

- అఖిలేశ్ యాదవ్ భారీ ఎన్నికల హామీ
- త్వరలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు
- పోటాపోటీగా హామీలు గుప్పిస్తున్న బీజేపీ, ఎస్పీ
- ఉద్యోగాల్లో మహిళలను 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న అఖిలేశ్

# ఆ శాఖకు నేను సంరక్షకుడిని మాత్రమే

- ముంబైలో నారా లోకేశ్
- ముంబైలో ఫార్చ్యూన్ ఇండియా సంస్థ '40 అండర్ 40' అవార్డుల కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన నారా లోకేశ్
- ఆర్పీఎస్జీ గ్రూప్ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన ప్రశ్నలకు లోకేశ్ జవాబులు
- కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారా బ్రహ్మణి

అమరావతి

వ్యాపారమైనా, రాజకీయమైనా తాను నిర్వహించే సంస్థలకు, శాఖలకు కేవలం సంరక్షకుడిని (కస్టోడియన్) మాత్రమేనని, తనకు అప్పగించిన బాధ్యతలను మరింత మెరుగైన స్థితికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పెట్టుబడుల ఆకర్షణలో స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే మూడు సూత్రాలే తమ విజయ రహస్యాలని ఆయన వెల్లడించారు. దేశంలోని యువ వ్యాపారవేత్తలు,

వివరాలు 2లో..



పెన్ సత్తా

గురువారం 27 ఆగస్టు 2026

# ఎన్నికల కోసం... పార్టీల వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. డిమాండ్లు ఎన్ని ఉన్నా చివరికి మూడు పార్టీలు ఒకే తాటిపైకి వచ్చి ఎన్నికలను ఎదుర్కొంటాయని కూటమి నేతలు భావిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయాన్ని దృష్టిలో పెట్టుకుంటే స్థానిక పోరు కూడా ప్రతిపక్షానికి పెద్ద సవాలుగా మారనుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి సాధించిన విజయం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పునకు కారణమైంది. ఇప్పుడు అదే ఐక్యతను గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు కొనసాగించడం కూటమికి ముఖ్యమైన అంశంగా మారింది. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. 2024 ఎన్నికల్లో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన ఆ పార్టీకి స్థానిక ఎన్నికలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే అవకాశం కావచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. కూటమిలో విభేదాలు వస్తాయని గతంలో చేసిన అంచనాలు ఫలించకపోవడంతో ఇప్పుడు కొత్త వ్యూహంతో ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి వైసీపీకి ఏర్పడింది.కొంతకాలం క్రితం వామపక్ష పార్టీలతో కలిసి పనిచేసే అవకాశాలపై చర్చ జరిగింది. ప్రజా సమస్యలపై ఉమ్మడి పోరాటాలు నిర్వహించాలనే ఆలోచన కూడా తెరపైకి వచ్చింది. అయితే ఆ స్థాయిలో రాజకీయ అవగాహన ముందుకు సాగలేదు. వామపక్షాలు తమ కార్యక్రమాలతో కొనసాగుతుండగా, వైసీపీ కూడా తన రాజకీయ మార్గంలోనే పయనిస్తున్నట్లు కనిపిస్తోంది.స్థానిక ఎన్నికలను 2024 అసెంబ్లీ ఎన్నికలతో పోల్చకూడదని వైసీపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల కాలంలో రాజకీయ పరిస్థితులు మారాయని, ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరిగిందని ఆ పార్టీ అంచనా వేస్తోంది. తమకు గతంలో బలమైన పట్టు ఉన్న ప్రాంతాలను నిలబెట్టుకోవడంతో పాటు కూటమికి అనుకూలంగా వెళ్లిన కొన్ని స్థానాల్లో తిరిగి పుంజుకోవాలని వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.అయితే స్థానిక ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నంగా ఉంటాయి. అభ్యర్థి వ్యక్తిగత ప్రభావం, స్థానిక సమస్యలు, సామాజిక సమీకరణాలు, గ్రామ స్థాయి సంబంధాలు ఫలితాలను ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఈసారి ఎవరి అంచనాలు ఎంతవరకు నిజమవుతాయన్నది ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టమవుతుంది.మొత్తానికి ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి వర్సెస్



వైసీపీ మధ్య ప్రధాన పోరుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, ఇతర రాజకీయ సంస్థలు పోటీ చేసినా ప్రధాన రాజకీయ దృష్టి మాత్రం ఈ రెండు శిబిరాలపైనే ఉండనుంది. 2024లో కూటమికి వచ్చిన భారీ ఓటు మద్దతును అది ఎంతవరకు నిలబెట్టుకుంటుందో, వైసీపీ తన ఓటు శాతాన్ని ఎంతవరకు పెంచుకుంటుందో ఈ ఎన్నికలు తేల్చనున్నాయి.

### తెరపైకి కులం కార్డు...

వైసీపీ నేతలు కుటుంబ వివాదాలకు, చేసిన నేరాలకు కులం రంగు పులుముకుంటున్నారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును, అతని కుమారుడిని ఈడీ అరెస్టు చేసింది. లిక్కర్ రవాణా టెండర్లలో వందల కోట్ల అక్రమాలు, దొంగ ఇన్‌వాయిస్‌లు, లగ్జరీ ఆస్తుల కొనుగోలుపై ఆధారాలతో దర్యాప్తు సంస్థ చర్యలు తీసుకుంటే? దానికి రాష్ట్ర ప్రభుత్వానికి గానీ, రాజకీయ కక్ష సాధింపులకు గానీ ముడిపెడుతూ బీసీ రంగు పులిమి బయటపడాలనుకుంటున్నారు.మరొకవైపు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి బైక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన దానయ్య అనే నిరుపేద గొర్రెల కాపరి బీసీ కాదా? ఆ నిరుపేద కుటుంబానికి కనీస సానుభూతి తెలపకపోగా, నిందితుడిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఏ తరహా బీసీ ఉద్ధరణకు సంకేతం? బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేసిన నేతలకు బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నేరం చేసింది తమ వర్గం వారైతే ఒక న్యాయం, నిరుపేదలు బాధితులైతే మరో న్యాయమా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.ఇక మరో నేత జోగి రమేష్ వ్యవహారంలోనూ ఇదే తీరు కనిపిస్తోంది. క్రిస్టియన్ మతాన్ని స్వీకరించిన వ్యక్తి సామాజిక మూలాలను పొలిటికల్ మైలేజ్ కోసం వాడుకుంటున్నారు. కుటుంబ వివాదంలో.. తమ కోడలికి అన్యాయం చేశారన్నది బహిరంగ నిజం. మరి ఆమె బీసీ బిడ్డ కాదా?. కుటుంబాన్ని సక్రమంగా ఉంచుకోలేక బీసీ అని కేకలేస్తే పనవుతుందా? .ఆర్థిక అక్రమాలు, తీవ్రమైననేరాలు , నిరుపేదల ప్రాణాలు తీసిన సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు విచారణ ఎదుర్కోనాల్సిందే. కేవలం వైఎస్సార్‌సీపీలో ఉంటేనే బీసీలు అవుతారా? ఇతర పార్టీల్లోని వారు, సాధారణ ప్రజలు బీసీలు కాదా? చేసిన తప్పుల తీవ్రతను కప్పిపుచ్చుకోవడానికి కులాన్ని, మతాన్ని కేడర్‌గా వాడుకోవాలనుకుంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతున్నప్పుడు కులం వెనుక దాక్కోవాలనుకోవడం రాజకీయ చేతకానితనం అవుతుంది. కానీ వైసీపీ నేతలకు తెలిసిన విద్య అదే.

# టీడీపీ సోషల్ మీడియా టాస్క్
# టార్గెట్ జెన్ జీ, ఆల్ఫా

**ఒంగోలు :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పాలనతో పాటు ప్రజలతో సమాచార సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా యువతను చేరుకోవడానికి సోషల్ మీడియాను సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యువతలో వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి డిజిటల్ వేదికలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారికి చేరువ చేయాలన్నది ఆయన ఆలోచనగా కనిపిస్తోంది.ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీలకు సోషల్ మీడియా ఎంత కీలకంగా మారిందో పలు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో రాజకీయ చర్చలు ఎక్కువగా డిజిటల్ వేదికలపైనే జరుగుతున్నాయి. ఒక అంశంపై ప్రజాభిప్రాయాన్ని వేగంగా ప్రభావితం చేయడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను నేరుగా ప్రజలకు వివరించేందుకు కూడా సోషల్ మీడియా ఉపయోగపడుతోంది. ఈ మార్పును గుర్తించిన బీజేపీ కూడా డిజిటల్ ప్రచారంపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది.ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా వ్యవస్థను మరింత చురుగ్గా మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కొంతమంది మంత్రుల డిజిటల్ కార్యకలాపాలపై చంద్రబాబు వివరాలు తెలుసుకున్నట్లు తెలుస్తోంది. నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వంగలపూడి అనిత , ఫరూక్ , కొండపల్లి శ్రీనివాస్ (తదితరులు తమ కార్యక్రమాలు, ప్రజా సంబంధిత విషయాలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటున్నారని చర్చ జరిగింది.అయితే ఇంతటితో సరిపోదని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలతో నిర్వహిస్తున్న సమావేశాలు, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను డిజిటల్ మాధ్యమాల ద్వారా వివరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒకే వేదికకు పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే అన్ని సోషల్ మీడియా



ప్లాట్‌ఫామ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన చెప్పినట్లు సమాచారం.ముఖ్యంగా వచ్చే రెండేళ్లలో యువ ఓటర్ల ప్రాధాన్యం మరింత పెరగనుందని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతకు ప్రభుత్వం ఏం చేస్తోంది, ఉపాధి, విద్య, పరిశ్రమలు, సాంకేతిక రంగాల్లో ఎలాంటి అవకాశాలు కల్పిస్తోంది అనే విషయాలను వారికి సులభంగా అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన 'జగన్ 2.0' యాప్ కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించే విషయంలో రాజకీయ నాయకులు మరింత ముందుండాలని చంద్రబాబు సూచించినట్లు తెలుస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తే స్పందించడం, సమస్యలను గుర్తించి పరిష్కరించడం, చేసిన పనులను పారదర్శకంగా వివరించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.అయితే సోషల్ మీడియాపైనే పూర్తిగా ఆధారపడకుండా ప్రధాన మీడియాకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు సూచించినట్లు సమాచారం. టెలివిజన్, పత్రికలు, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా.. అన్ని వేదికలను సమన్వయంతో ఉపయోగించినప్పుడే ప్రభుత్వ సందేశం విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తుందని భావిస్తున్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం డిజిటల్ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేసి యువతతో ప్రత్యక్ష సంబంధం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది

## జోగి ఫ్యామిలీ అడ్డంగా బుక్...

**విజయవాడ :** మాజీ మంత్రి జోగి రమేష్ తన కుటుంబాన్ని రాజకీయాల కోసం వీధిన పడేసారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కోడలిని కుమార్తె కంటే బాగా చూసుకున్నానని ప్రకటించారు. ఇదంతా కల్పితం మాత్రమేనని.. దీని వెనుక చంద్రబాబు, లోకేష్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారని.. పెద్ద పెద్ద వారి కుటుంబాల్లోనే వివాదాలు ఉన్నాయని.. తన కుటుంబంలో కేవలం తన కుమారుడు, కోడలి మధ్య విభేదాలు మాత్రమేనని.. తమ కోడలి ఫిర్యాదు కంటే ముందే తాము విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు నిన్ననే జోగి రమేష్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు. నెల రోజులుగా క్షోభ అనుభవిస్తున్నామని చెప్పుకొచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ జోగి రమేష్ కోడలు మేఘన, ఆమె తండ్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించే ప్రయత్నం చేశారు.తనకు అత్తవారింట్లో ఎదురైన పరిణామాల గురించి వివరిస్తూ కన్నీటి పర్యంతం అయ్యారు మేఘన. సంసారానికి పనికిరాని లోపం కొడుకు జోగి రాజీవ్ కు ఉందని తెలిసి.. కేవలం పరువు, భారీ కట్నం కోసమే తమకు అబద్ధాలు చెప్పి మోసపూరితంగా పెళ్లి చేస్తారని మేఘన కుండబద్దలు కొట్టారు. మరింత అదనపు కట్నం తెస్తేనే నీ నీ భర్తకు ఫీలింగ్స్ వస్తాయి.. నువ్వు సంతోషంగా ఉంటావు అంటూ జోగి రమేష్ భార్య శకుంతల తనను చిత్రహింసలకు గురి చేసిందని మేఘన చెప్పారు. బయట సమాజానికి హిందూ సంప్రదాయ కుటుంబం గా బిల్డప్ ఇచ్చే జోగి రమేష్ ఇంట్లో.. అసలు స్వరూపం వేరని.. వారిది పక్కా క్రిస్టియన్ కుటుంబమని మేఘన ఆధారాలతో సహా బయటపెట్టారు.కొత్తగా అత్తవారింట్లో అడుగుపెట్టిన తనకు పూజ చేసేందుకు ప్రత్యేకమైన గది కూడా లేదని.. తాను హిందూ దేవుళ్ల ఫోటోలు పెట్టి పూజలు చేస్తుంటే అడ్డుకునేవారని కొచ్చారు. హారతి పళ్లాలు, అగరబత్తులను నేలకేసి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అత్త హిందూ దేవుళ్లను అసభ్యంగా దూషిస్తూ.. బలవంతంగా మతం మార్చేందుకు విపరీతంగా ఒత్తిడి చేశారని ఆరోపించారు.

## ఇక రాష్ట్రమంతటా 'సంజీవని'..

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. ఈ సమీక్ష సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఆరోగ్య సేవలు, ప్రతి పౌరునికి డిజిటల్ హెల్త్ రికార్డులు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, ఆ తర్వాత ఫాలో-అప్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ రికార్డులతో ఈ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అమలు చేస్తే వైద్య సేవల్లో పెను మార్పులు తీసుకురావచ్చని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య సమాచారం యొక్క గోప్యతకు, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు అధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన అప్‌డేట్‌లను నేరుగా వారి మొబైల్ ఫోన్‌లకే పంపేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సూచించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం, సరైన సమయంలో చికిత్స అందించడం ద్వారా కుటుంబాలపై పడే వైద్య, విద్యా ఖర్చుల భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో 'సంజీవని' ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

## ఆ శాఖకు నేను సంరక్షకుడిని మాత్రమే:

-మొదటిపేజీ తరువాయి

ప్రతిభావంతులకు ఫార్చ్యూన్ ఇండియా సంస్థ '40 అండర్ 40' పేరుతో ముంబైలో అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్, మంత్రి నారా లోకేశ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో భాగంగా, డైరీ రంగంలో విలువ ఆధారిత ఉత్పత్తుల విభాగంలో హెరిటేజ్ సంస్థ సాధించిన ప్రగతికి గాను, ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణికి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ చేతుల మీదుగా 'ఫార్చ్యూన్ ఇండియా 40 అండర్ 40' అవార్డును ప్రదానం చేశారు.

### ఏపీ పెట్టుబడుల రహస్యం ఇదే

అనంతరం జరిగిన ఇంటరాక్టివ్ సెషన్‌లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఆర్పీఎస్జీ గ్రూప్ వైస్ చైర్మన్ శాశ్వత్ గోయెంకా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన ఆసక్తికర సమాధానాలిచ్చారు. "ప్రభుత్వ నిర్వహణలో మీరు క్రమశిక్షణ పాటిస్తున్నారు. పొదుపు గురించి మాట్లాడారు. ఈ ఆలోచన మీకు ఎక్కడి నుంచి వచ్చింది?" అని గోయెంకా ప్రశ్నించగా, లోకేశ్ బదులిచ్చారు. "వ్యాపారంలో అయినా, రాజకీయాల్లో అయినా మనం నిర్వహించే సంస్థలకు కేవలం సంరక్షకులం మాత్రమేనని నేను బలంగా నమ్ముతాను. ఒక మంత్రిగా నేను ఇక్కడికి వచ్చింది కేవలం మానవ వనరుల అభివృద్ధి, విద్యాశాఖకు సంరక్షకుడిగా మాత్రమే. గతంలో వ్యాపారంలో, ఇప్పుడు ప్రభుత్వ బాధ్యతల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నాను" అని వివరించారు. పెట్టుబడుల కోసం అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది ఏమిటన్న ప్రశ్నకు లోకేశ్ రెండు ప్రధాన కారణాలను తెలిపారు. "మొదటిది, మేము అనుసరించే మూడు 'ఎస్'ల విధానం. స్పీడ్ (వేగం), సర్వీస్ (సేవ), స్టెబిలిటీ (స్థిరత్వం). మేము ఎంత వేగంగా అనుమతులు ఇస్తున్నామో చాలా పరిశ్రమలకు తెలుసు. ఇక సర్వీస్ విషయానికొస్తే, పెట్టుబడిదారులకు వారి ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి శనివారం రాత్రి నేనే స్వయంగా మెసేజ్ పంపి ఫీడ్‌బ్యాక్ ఇస్తాను. మూడోది, విధానాల్లో స్థిరత్వం. ప్రభుత్వాలు మారినా మా విధానాలు కొనసాగుతాయి. ఇది పెట్టుబడిదారులకు భరోసా ఇస్తుంది" అని లోకేశ్ అన్నారు. "రెండో ముఖ్య కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు గారు. సీబీఎన్ అంటే అదొక బ్రాండ్. ఆయనకు అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. పెట్టుబడులకు అవసరమైన తలుపులు తెరువగల ముఖ్యమంత్రి ఉండటంతో మా పని సగం సులభమవుతుంది. మిగిలిన సగం పనిని నేను సమావేశ మందిరంలో ఒప్పందాన్ని ఖరారు చేయడం ద్వారా పూర్తి చేస్తాను. మా ఇద్దరి భాగస్వామ్యమే ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలుపుతోంది" అని లోకేశ్ తెలిపారు. కుటుంబ వ్యాపారాల్లో ఉన్న యువత తమ కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి, కొత్త రంగాల్లో పరిశోధనలపై భారీగా పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. అంతరిక్షం, క్వాంటమ్ టెక్నాలజీ, మెటీరియల్ సైన్సెస్ వంటి రంగాల్లో భారతదేశం ఎంతో సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. "రేపటి తరం గర్వపడేలా ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి నగరం చరిత్ర సృష్టించబోతోంది. ప్రపంచమంతా చెప్పుకునేలా ఒక మోడల్‌ను ఏపీలో నిర్మించాలన్నది మా లక్ష్యం. ఈ మార్పులో మీరంతా భాగస్వాములు కావాలి. మేము చేసే ప్రతి తప్పు నుంచి నేర్చుకోవడానికి, రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి మీ సలహాలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం" అని యువ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి లోకేశ్ అన్నారు.

## రాయలసీమకు జగన్ ఏం చేశారు?



-మొదటిపేజీ తరువాయి

పోతిరెడ్డిపాడులకు ఏం చేశారో చెప్పుకోలేని దుస్థితిలో ఆయన ఉన్నారు" అని దుయ్యబట్టారు. "సూపర్ ఎల్ నినో ప్రభావంతో గతేడాది 2,000 టీఎంసీలు వచ్చిన శ్రీశైలంకు ఈసారి కేవలం 208 టీఎంసీల నీరే వచ్చింది. ఇందులో మన వాటా 66 శాతమే. అయినా రాయలసీమ తాగునీటి అవసరాల కోసం ప్రతిరోజూ 11,500 క్యూసెక్కుల నీటిని పంపిస్తున్నాం. నీటిని పొదుపుగా వాడుకోవాలని, 2027 జులై వరకు తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని మే నెల నుంచే రైతులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం" అని మంత్రి వివరించారు. తెలంగాణ విద్యుదుత్పత్తి వల్ల శ్రీశైలం నీరు వృథా అవుతోందన్న జగన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "శ్రీశైలంలో విద్యుదుత్పత్తి చేస్తే ఆ నీరు నాగార్జునసాగర్‌కే వస్తుందన్న కనీస జ్ఞానం ఐదేళ్లు సీఎంగా చేసిన వ్యక్తికి లేకపోవడం విడ్డూరం. ఆ నీరు కూడా మన తాగునీటి అవసరాలకే ఉపయోగపడుతుంది. అనవసర విద్యుదుత్పత్తిని నియంత్రించాలని ఇప్పటికే కేఆర్ఎంబీకి, కేంద్ర జలశక్తి శాఖకు లేఖలు రాశాం" అని తెలిపారు.

### జగన్ ఐదేళ్లలో ఏం చేశారు?

"2019లో 49 సీట్లు ఇచ్చి గెలిపిస్తే రాయలసీమకు ఏం చేశారో జగన్ గుండెల మీద చేయి వేసుకుని చెప్పగలరా?" అని నిమ్మల ప్రశ్నించారు. అంతేకాదు, గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టారు. శ్రీశైలం: ప్రాజెక్టుకు ప్రమాదం ఉందని సీడబ్ల్యూసీ హెచ్చరించినా ఐదేళ్లలో పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.203 కోట్లతో మరమ్మతులు చేపట్టింది.

తుంగభద్ర: సీమకు జీవనాధారమైన ఈ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉన్నా పట్టించుకోలేదు. మా ప్రభుత్వం 33 గేట్లను మార్చి 105 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకుంది.

గోరుకల్లు: రిజర్వాయర్ ప్రమాదంలో ఉందని అధికారులు హెచ్చరించినా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. మేము రూ.59 కోట్లతో టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టాం.

హంద్రీ-నీవా: ఐదేళ్లలో జగన్ చేయలేని పనులను, మా ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.3,860 కోట్లతో చేపట్టింది. తిరుమల వరకు కృష్ణా జలాలను తీసుకెళ్లేందుకు మరో రూ.1,300 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టింది.

వైసీపీ పాలనలో రాయలసీమకు మోసం తప్ప ఏమీ జరగలేదని వారి పార్టీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా చెప్పారని నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు.

# నేను లోకల్... పక్కా మాస్.





- వైసీపీ నాయకులకు మంత్రి సవిత స్ట్రాంగ్ వార్నింగ్.
- 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా..?.
- ఒక్క రోడ్డ యినా వేశారా..?,
- అభివృద్ధి పైన చర్చకు రెడీ.
- ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేసుకోండి.
- నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదు.
- ఏటా డీఎస్సీలు నిర్వహించ బోతున్నాం.
- పుట్టింది పెనుకొండలో ... పెరిగింది అక్కడే... పోయేది అక్కడే.
- నేనేంటో పెనుకొండ వాసులకు తెలుసు.
- ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటున్నాను మంత్రి సవిత.
- గోరంట్ల మండలంలో రూ.250 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.

**గోరంట్ల, పెన్ సత్తా, ఆగస్ట్ 26:**మా నాయకుడు రప్పా రప్పా అని నరకమని చెప్పలేదు, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదు, మాకు సభ్యత, సంస్కారం నేర్పారు, ఒకర్ని ఇబ్బంది పెట్టే నైజం మాది కాదు అని మంత్రి సవిత ఏద్దేవా చేసారు. బుధవారం గోరంట్ల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సవిత మాట్లాడుతూ మీకు దమ్ముంటే అభివృద్ధి పై చర్చకు రండి, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గ మైనా, ధర్మవర మైనా, పులివెందు లైనా, ప్లేస్, టైమ్ మీరే డిసైడ్ చేయండి అంతే గాని నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదు, మేం పక్కా మాస్, మా నోళ్లకు కంట్రోల్ ఉండదు ఖబడ్దార్ అంటూ వైసీపీ నాయకులను హెచ్చరించారు. నేను లోకల్, పుట్టింది ఇక్కడే, పెరిగింది ఇక్కడే, పోయేది ఇక్కడే, నేనేంటో పెనుకొండ వాసులందరికీ తెలుసు, శత్రువు ఇంటికి వచ్చినా కాఫీ ఇచ్చి గౌరవమిస్తా, సొంత కార్యకర్తల పై, బంధువుల పై తప్పుడు కేసులు పెట్టే నైజం నాది కాదు అని సవిత అన్నారు. 5 ఏళ్లలో జగన్ రెడ్డి ఏనాడైనా డీఎస్సీ నిర్వహించారా?, రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్డు వేశారా?, జల్ జీవన్, జలధార అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారా?, చివరికి పులివెందులకు సాగునీరు ఇచ్చింది చంద్రబాబే, త్వరలో తాగునీరు కూడా ఇవ్వబోతున్నదీ చంద్రబాబే అంటూ వైసీపీ నాయకుల పై మంత్రి సవిత తీవ్రంగా విరుచుపడ్డారు. తనను గెలిపించిన పెనుకొండ నియోజక వర్గ వాసుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినతరవాతే గ్రామాల్లో అడుగుపెడుతున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అభివృద్ధి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వమని స్పష్టంచేశారు. అక్టోబర్ నుంచి నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. త్వరలో ఇళ్ల స్థలాలు కూడా అందజేయ బోతున్నామని వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించి, గొడ్డలి పార్టీకి గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపు నిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు నాలుగు కిలో మీటర్ల మేర రూ.2.50 కోట్ల చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, గత ఎన్నికల్లో గోరంట్ల మండల వాసులు తనను అఖండ మెజార్టీ ఇచ్చారన్నారు. గౌని వారి పల్లి పంచాయతీ మెయిన్ రోడ్డు నుంచి చెట్ల మురంపల్లి వరకు రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని ఆనాడే చెప్పానని, ఇపుడు మాట నిలబెట్టుకున్నానని అన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు, సీసీ డ్రైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. అక్టోబర్ నెలలో నూతన పెన్షన్లు ఇవ్వబోతున్నామన్నారు. ఇళ్ల స్థలాలు కూడా కేటాయించనున్నామని మంత్రి సవిత తెలిపారు.

**ఇక్కడే పుట్టా... ఇక్కడే పెరిగా...ఇక్కడే పోతా..**

'నాది పెనుకొండే, ఇక్కడే పుట్టా, ఇక్కడే పెరిగా, ఇక్కడే పోయేది నా గురించి పెనుకొండ నియోజక వర్గ వాసులందరికీ తెలుసు. నా ఇంటికొస్తే శత్రువు కైనా కాఫీ ఇచ్చి సాగునంపుతా ఇదీ నా నైజం, నా కార్యకర్తల పై, బంధువుల పై తప్పుడు కేసులు పెట్టడం నాకు చేతకాదు అని మంత్రి సవిత అన్నారు. తమ నాయకుడు రప్పా రప్పా నరకమని, కబ్జాలు, దోపీడీలు చేయమని చెప్పలేదని న్నారు. తమకు సభ్యత, సంస్కారం నేర్పారని, వైసీపీ నాయకులకు దమ్ముంటే అభివృద్ధి పైనా చర్చకు రావాలని, పెనుకొండ అంబేద్కర్ జంక్షన్ అయినా, గోరంట్ల నిమ్మల కృష్ణప్ప థియేటర్ అయినా, కల్యాణదుర్గ మైనా, ధర్మవర మైనా, పులివెందు లైనా, ఎక్కడైనా ప్లేస్, టైమ్ వారే డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. నోరుంది కదా అని మాట్లాడితే ఊరుకునేది లేదని, తాము పక్కా మాస్ అని, తమ నోళ్లకు కంట్రోల్ కూడా ఉండదు అని వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోడ్డూ కూడా నిర్మించలేదని మంత్రి సవిత మండి పడ్డారు. జలజీవన్ మిషన్ నిధులు కూడా వినియోగించలేని అసమర్థ ప్రభుత్వమని మండి పడ్డారు. ఒక డీఎస్సీని కూడా జగన్ నిర్వహించ లేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ నిర్వహించిందన్నారు. ఆ డీఎస్సీ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ జగన్ కడుపు మంట తీర్చుకుంటున్నారన్నారు. ఇక పై ఏటా డీఎస్సీలు నిర్వహించి, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్లు కూడా జారీ చేసి ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతామని తెలిపారు. 2014-19లో పులివెందులకు సాగునీరు ఇచ్చిన సీఎం చంద్రబాబుదే అన్నారు. ఇపుడు పులివెందులకు తాగు నీరు కూడా అందించబోతున్న ఘనత కూడా ఆయనేదనని మంత్రి సవిత తెలిపారు.

**స్థానికం'లో కూటమికే పట్టం కట్టండి...**

గతంలో ఎన్నడూ జరగలేనంత అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండళ్ల లోనే చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలానికి సంబంధించి పలు ఎన్నికల హామీలు నెరవేర్చామని, మిగిలిన హామీలను స్థానిక ఎన్నికలు ముగియగానే చేపడతామని మాటిచ్చారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి అయితే, విధ్వంసానికి మారు పేరు వైసీపీ అని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టాలని గోరంట్ల మండల వాసులకు మంత్రి సవిత పిలుపు నిచ్చారు.



# జలాధార పనులను పరిశీలించిన మంత్రి సవిత.





**గోరంట్ల, పెన్ సత్తా, అగస్ట్ 26:** పెనుకొండ నియోజకవర్గంలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు నీటి వనరులను సద్వినియోగం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలాధార కార్యక్రమం పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు. గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో జరుగుతున్న జలాధార పనులను బుధవారం మంత్రి సవిత పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జలాధార పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని, పెనుకొండ నియోజకవర్గంలో సుమారు రూ.3 కోట్ల వ్యయంతో 43 పనులు చేపట్టామని తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, చెరువులు, నీటి వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు, ప్రజలకు ప్రయోజనం కల్పించడమే జలాధార కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జలాధార పనుల వల్ల భూగర్భ జలమట్టాలు పెరిగి సాగునీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సవిత సూచించారు. జలాధార పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు వారాల్లో దావాజీ గూడెం రహదారి పూర్తి చేయాలి.

- అధికారులను ఆదేశించిన విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ.



**గన్నవరం, పెన్ సత్తా, ఆగస్ట్ 26:** పుట్టగుంట ప్రధాన రహదారి నిర్మాణాన్ని మరో మూడు వారాల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. దావాజీగూడెం రహదారి పనుల పురోగతి పై గన్నవరం కార్యాలయంలో ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లను అత్యవసరంగా పక్కకు మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తారు ధరలు భారీగా పెరగడంతో రహదారి అంచనా వ్యయం పెరిగిందని, సవరించిన అంచనాలకు పరిపాలనా ఆమోదం పొందే ప్రక్రియ కారణంగానే పనులు ఆలస్యమైనట్లు ఎమ్మెల్యేకు వివరించారు. అయితే ఆ కారణాలు ఇక పై పనులకు అడ్డంకి కాకూడదని, మూడు వారాల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు రహదారిని అందుబాటు లోకి తీసుకురావాలని యార్లగడ్డ ఆదేశించారు. ఈ రహదారి పూర్తయితే ఉంగుటూరు మండలం లోని పలు గ్రామాలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఆయన తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు.

## మదర్ థెరీసా సేవలు మరువలేనివి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 26:**మదర్ థెరీసా 116 వ జయంతి సందర్భంగా జ్ఞానాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు ఆంటోనీ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలు చిరస్మరణీయమని, పేదలు, నిరుపేదలు, అనాథలు, ఆపన్నులకు ఆమె అందించిన సేవలు మానవతకు గొప్ప ఆదర్శమని అన్నారు. ఆమె చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపు నిచ్చారు.

సమాజంలో మానవత్వం, సేవాభావం, కరుణ వంటి విలువలను మరింతగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంటోనీ శేఖర్ టీం సభ్యులు, వీర మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు.





**సింహాచలం, పెన్ సత్తా, ఆగస్టు 26:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు బుధవారం సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రాన్ని సందర్శించి స్వామి ని దర్శించుకున్నారు.

ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి కి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది నాదస్వరం, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం న్యాయమూర్తి ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, ఆలయ గర్భాలయంలో వరాహ లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ వేద పండితులు జస్టిస్ తర్లాడ రాజశేఖర రావుకు వేదాశీర్వచనం అందజేశారు.

ఈ సందర్భంగా దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకట్రావు న్యాయమూర్తి కి శేషవస్త్రం కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేసి, స్వామివారి దివ్య చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్-ఉన్-నబీ ర్యాలీ.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు.



**గోపాలపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 26:**పవిత్ర మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని గోపాలపట్నం తాహా మసీదు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీ శాంతి ర్యాలీ ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మసీదు వద్ద నుంచి ప్రారంభ మైన ర్యాలీలో స్వయంగా పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి నడిచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన మైన 'మిలాద్-ఉన్-నబీ' సర్వమానవాళికి ఎంతో పవిత్ర మైన రోజని కొనియాడారు. ప్రవక్త బోధించిన శాంతి, కరుణ, సమభావం, సోదరభావం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ముస్లిం సోదరులందరికీ మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ ఒ ఇస్లామిక్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె. ఎమ్. సుభాని, తాజ్, కాసిం, అలీ తదితరులు

గోపాలపట్నం తాహా మసీదు కమిటీ అధ్యక్షుడు నసీర్ ఖాన్, జిలాని, బొఖారి, ఖాదరి ఖలీల్, కమిటీ సభ్యులు

నందమూరి నగర్ మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్.కె. నాగూర్, సభ్యులు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, మత పెద్దలు, యువకులు పాల్గొని మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు.ఐ

# సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే కొణతాల.



**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 26:** పట్టణం గవరపాలెంలో కొలువై ఉన్న సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన

కొణతాల రామకృష్ణ ని ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు . కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గవరపాలెంలో ప్రతి సంవత్సరం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం ప్రజల ఆధ్యాత్మికతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అనకాపల్లి నియోజకవర్గ ప్రజలందరి పై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్య పరిష్కరించిన సుందరపు



**మునగపాక, పెన్ సత్తా, ఆగస్ట్ 26:** మండలం లోని అరబుపాలెం గ్రామ పంచాయతీలో పాత త్రాగు నీటి పైపు లైను పూడికతో నిండిపోవడం వల్ల గత వారం రోజుల నుండి త్రాగునీరు సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను

కూటమి నాయకుల విజ్ఞప్తి మేరకు స్పందించిన నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ స్థానిక పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎండిఓ తో చర్చించి జనరల్ ఫండ్ నుండి నిధులు సమకూర్చి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా సుమారు నాలుగు లక్షల రూపాయలు త్రాగునీటి సమస్య కొరకు కేటాయించడం జరిగింది. సమస్యని వెంటనే పరిష్కరించి నిధులు సమీకరించి పనులు ప్రారంభించినందుకు శాసనసభ్యునికి కూటమి నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సరగడం యోగి నాగేశ్వర రావు, కోయిలాడ ఎర్రయ్య నాయుడు, బొడ్డేడ గంగాధర్, కోయిలాడ మోహన గంగాధర్ రావు, సరగడం వెంకట సూర్య నారాయణ, ఆడారి సత్యనారాయణ, ఆడారి నాగేశ్వర రావు, బొడ్డేడ సుబ్బారావు, ఆడారి పైడికొండ, జంపా ముసలి అప్పారావు, బొడ్డెడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోరంట్ల--హిందూపురం జాతీయ రహదారి పనులను వేగవంతం చేసిన మంత్రి.





## పూర్తయిన రహదారి పనులను ప్రారంభించిన మంత్రి సవిత.


**పెనుకొండ, పెన్ సత్తా, ఆగస్ట్ 26:** నియోజకవర్గం లోని గోరంట్ల మండలం నుంచి హిందూపురం వరకు సుమారు 30 కిలో మీటర్ల మేర రూ.500 కోట్ల వ్యయంతో చేపడుతున్న జాతీయ రహదారి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోకి భారీ వాహనాల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి సవిత దృష్టికి తీసుకువచ్చారు. దీని పై వెంటనే స్పందించిన మంత్రి సవిత జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో పూర్తయిన రహదారి పనులను మంత్రి సవిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. జాతీయ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వస్తే గోరంట్ల, హిందూపురం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్



హైవే అధికారులు గోరంట్ల మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కోట్ని వీధి మరిడి మాంబ అమ్మవారి పండగ





**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 26:**ఎన్నో సంవత్సరాలు చరిత్ర కలిగిన అనకాపల్లి పట్టణం లోని కోట్ని వీధి లో వెలిసిన మరిడి మాంబ అమ్మవారి పండగ మహోత్సవాల గురువారం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని, గత ఏడాది వలె ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా అమ్మవారి పండగ నిర్వహిస్తామని ఉత్సవ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ పురవీధుల్లో భారీ విద్యుత్ అలంకరణ, భారీ స్టేజ్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. పండగ రోజు గురువారం ఉదయం అమ్మవారికి గజమాలతో ప్రత్యేక అలంకరణ అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఆలయ చుట్టు పక్కల ఉన్న మహిళలు అమ్మవారికి పసుపు కుంకు నైవేద్యం సమర్పించుకొని అమ్మవారి మొక్కులు తీసుకుంటారన్నారు. పండగ రోజు అమ్మవారిని ప్రజా ప్రతినిధులు అధికారులు దర్శనం చేసుకుంటారని ఆయన తెలియజేశారు. పండగలో స్టేజ్ ప్రోగ్రాములు, కోట్ని వీధి రామాలయం వద్ద ఆధ్వర్యంలో ఏలిఏనుగు ఊరేగింపు, అమ్మవారి ఎత్తయిన ప్రభలు ఊరేగింపు, ఆల్ మిక్స్ నృత్యాలు, అమ్మవారి బొమ్మల డాన్స్ కోలాటం, ప్రసాదాలు పంపిణీ, భారీ ముందు గుండు కాల్చడం కాల్చబడును కమిటీ సభ్యులు తెలిపారు.

# నూకాంబికను దర్శించుకున్న కొండపల్లి దంపతులు





**అనకాపల్లి, పెన్ సత్తా, ఆగస్ట్ 26:**ఉత్తరాంధ్ర ఇలవేల్పు, రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన, గవరపాలెం వెలసిన నూకాంబిక దేవస్థానంలో బుధవారం రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దంపతులు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ఆయనకు వేద పండితులు ఆలయ మర్యాదలతో ఆశీర్వాదం చేశారు. ఆయనకు దేవస్థానం చైర్మన్

పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ,

రాష్ట్రగవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, ఆలయ ధర్మకర్తలు

సూరే సతీష్, దాడి రవి కుమార్,

పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడ్రాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐరాస కమిటీ ఆరోపణల్ని ఖండించిన భారత్

భారత్‌లోని వివిధ జాతి, మత వర్గాలపై వివక్ష, హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఐక్యరాజ్యసమితికి (ఐరాస) చెందిన ఓ కమిటీ చేసిన వ్యాఖ్యల్ని భారత ప్రభుత్వం ఖండించింది. ఐరాసకు చెందిన కమిటీ ఆన్ ది ఎలిమినేషన్ ఆఫ్ రేషియల్ డిస్క్రిమినేషన్ చేసిన ఆరోపణల్ని పూర్తి స్థాయిలో తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. ఐరాస కమిటీ తన నివేదికలో భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగలు , షెడ్యూల్డ్ కులాలు , రోహింగ్యా శరణార్థులు ముఖ్యంగా పౌరసత్వం లేని వ్యక్తులపై పెద్ద ఎత్తున మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుతన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే భారత్‌లో హేట్ స్పీచ్, హేట్ క్రైమ్‌కు (ద్వేషపూరిత నేరాలు) పాల్పడుతున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. బెంగాలీ మాట్లాడే ముస్లింలపై ఘటనలు పెరిగాయని పేర్కొంటూ, వాటికి బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

అయితే ఇక్కడ ఐరాస కమిటీ విడుదల చేసిన రిపోర్టులోని కొన్ని అంశాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో, తప్పుడు కోణంలో రూపొందించిన కమిటీ రిపోర్టు అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ఖచీ జజు=ఐ ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. జాతి వివక్షను ఎదుర్కోవడంలో భారతదేశ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.'ఈ నివేదికలోని దురుద్దేశపూర్వక, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యల్ని, ఆరోపణల్ని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోంది. జాతి వివక్షకు



వ్యతిరేకంగా భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంది. దానిని అణచివేసే చర్యల్లో కూడా ఎప్పటికీ వెనుకడుగు వేయదు.' అని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి సమీక్షా సమావేశంలోనే భారతదేశం తన రాజ్యాంగ రక్షణలు, బలమైన చట్టపరమైన వ్యవస్థ, విభిన్న సంస్కృతుల సమ్మేళనం, వెనుకబడిన వర్గాల పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని స్పష్టంగా వివరించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు.

**కమిటీ ఆరోపణల్ని ఇదివరకే ఖండించిన తుషార్ మెహతా బృందం!**

ఇదే సమయంలో సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా నేతృత్వంలోని భారత ఉమ్మడి మంత్రిత్వ శాఖల ప్రతినిధి బృందం ఇదివరకే ఈ ఆధారాల్లేని ఆరోపణలు, కమిటీ పరిధి దాటి చేసిన వ్యాఖ్యల్ని తిరస్కరించిందని ఆయన గుర్తుచేశారు. ఖచీ జజు=ఐ సమీక్ష ఆగస్ట్ 11, 12 తేదీల్లో జెనీవాలో జరిగింది. ఇందులో భారత్ సమర్పించిన 12వ, 21వ సంయుక్త నివేదికల్ని పరిశీలించారు. ఈ నివేదికల్ని భారత్ 2023లో జజు=ఐ కు సమర్పించింది. ఆ సమీక్షలో జాతి వివక్ష నిర్మూలనకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందం అమలుకు సంబంధించిన పరిపాలనా చర్యలు, అణగారిన వర్గాల్లో సాధించిన పురోగతి, పక్షపాతం ఎదుర్కొనేందుకు చేపట్టిన విధానపర చర్యలు వంటి అంశాలు చర్చించారు.

జెనీవాలోని భారత శాశ్వత మిషన్ ప్రకారం- భారత ప్రతినిధి బృందం దేశంలోని రాజ్యాంగ, చట్టపరమైన రక్షణలు, సానుకూల చర్యలు, ప్రజాస్వామ్య జవాబుదారీ తనం, న్యాయపరమైన పరిష్కారాలు, వైవిధ్యం వంటి విధానాల్ని వివరించింది. అణగారిన వర్గాల కోసం నిరంతరం కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అభివృద్ధి చర్యల్ని కూడా భారత్ ప్రస్తావించింది. దేశంలోని ప్రతి ఒక్కరికీ సమానత్వం, గౌరవం, అవకాశాలు కల్పించే దిశగా భారత్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోందని భారత ప్రతినిధి బృందం పేర్కొంది. ఇక త్వరలోనే ఐరాస కమిటీ నివేదికలోని పరిశీలనలపై భారత్ నిర్దిష్ట విధానం ప్రకారం అధికారికంగా, సరైన సమాధానం ఇస్తుందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఖచీ జజు=ఐ అనేది ప్రపంచవ్యాప్తంగా అన్ని రకాల జాతి వివక్షల నిర్మూలనపై అంతర్జాతీయ కన్వెన్షన్ (×జజు=ఐ) అమలును పర్యవేక్షించే 18 మంది స్వతంత్ర నిపుణుల కమిటీ. 1960ల నాటి నుంచే భారతదేశం ఈ కన్వెన్షన్‌లో క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. అయితే జజు=ఐ ఇచ్చే సూచనలు, సిఫార్సులు కేవలం సలహాల రూపంలోనే ఉంటాయి.

# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్

దేశంలోని 7 ప్రధాన రైల్వే మార్గాలను ఫోర్- ట్రాక్‌గా (నాలుగు లైన్లు) విస్తరిస్తున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. దాదాపు 11 వేల కిలోమీటర్ల మేర రైల్వే నెట్‌వర్క్‌ను నాలుగు లైన్లుగా విస్తరించే పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు. సరకు రవాణా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడం, వేగవంతం చేయడం కూడా ఈ భారతీయ రైల్వే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఉద్దేశంగా చెబుతున్నారు. ఈ 7 హై డెన్సిటీ మార్గాలు మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో కేవలం 16 శాతంగానే ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా జరుగుతున్న మొత్తం రైల్వే ట్రాఫిక్‌లో ఈ మార్గాల వాటానే సుమారు 41 శాతంగా ఉందని అశ్విని వైష్ణవ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. దీంతో ఈ మార్గాల్లో సామర్థ్యాన్ని పెంచడం భారతీయ రైల్వేలకు అత్యంత కీలకంగా మారింది. అందుకే వీటిని ప్రాధాన్యత క్రమంలో విస్తరిస్తున్నట్లు, ఈ రద్దీ ఎక్కువగా ఉండే 7 కీలక రైలు మార్గాల అభివృద్ధిపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించినట్లు వెల్లడించారు. ఈ రద్దీ రూట్లలో దిల్లీ- హౌవ్?డా, ముంబయి- దిల్లీ, హౌవ్?డా- చెన్నై వంటి కీలక నగరాలు ఉన్నాయి.

**7 హై డెన్సిటీ రైల్వే రూట్లు ఇవే**

దేశంలోని ప్రధాన నగరాలు, ప్రాంతాల్ని అనుసంధానించే ఈ 7 కారిడార్లలో ట్రాక్స్ విస్తరణ వేగంగా జరగనుంది. ఆ 7 ప్రధాన రూట్లు ఇవే!

దిల్లీ- హౌవ్‌డా
హౌవ్‌డా- చెన్నై
చెన్నై- ముంబయి
ముంబయి- దిల్లీ



దిల్లీ- చెన్నై
ముంబయి- హౌవ్‌డా
దిల్లీ- గువాహటి

ఈ మార్గాలు దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలు, నగరాలు, పారిశ్రామిక ప్రాంతాల్ని అనుసంధానిస్తున్నాయి. దీంతో వీటిపై ప్రయాణికుల రైళ్లతో పాటు సరుకు రవాణా రైళ్ల ట్రాఫిక్ కూడా అధికంగా ఉంటుంది. ఇక ఈ ప్రధాన రైల్వే మార్గాల్లో అదనపు ట్రాక్స్ అందుబాటులోకి వస్తే రైళ్లను మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉన్న ట్రాక్స్‌పై ఒత్తిడి తగ్గడంతో పాటు, ప్రయాణికులు అలాగే సరుకు రవాణా రైళ్లను మరింత సమర్థవంతంగా నడిపించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. రైలు ప్రయాణాలకు రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు, వచ్చినా ఎదుర్కొనేందుకు ఈ విస్తరణ ఉపయోగపడుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. హై డెన్సిటీ మార్గాల విస్తరణ కేవలం రైళ్ల సంఖ్యను పెంచడానికి మాత్రమే కాకుండా, దేశ రవాణా వ్యవస్థలో రైలు మార్గాల సామర్థ్యాన్ని పెంచే విస్తృత ప్రణాళికలో భాగమని వైష్ణవ్ తెలిపారు. రైలు రవాణా ద్వారా రవాణా ఖర్చుల్ని తగ్గించడం, సరుకు తరలింపును వేగవంతం చేయడం, ప్రయాణికుల రద్దీని నిర్వహించడం వంటి ప్రయోజనాలు ఉంటాయని రైల్వే శాఖ కూడా పేర్కొంది.

**హై డెన్సిటీ మార్గాల్లో 'కవచ్' విస్తరణ**

ఇదిలా ఉండగా, దేశంలోని కీలక రైలు మార్గాల్లో భద్రతను పెంచేందుకు స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్ 4.ా.' అమలును కూడా విస్తరిస్తున్నారు. 2026, జులై 22న లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం- దిల్లీ- ముంబయి, దిల్లీ- హౌవ్?డా రైలు కారిడార్లలో కలిపి 2490 రూట్ కిలోమీటర్లకు కవచ్ 4.ా. విస్తరించింది. కవచ్ 4.ా. లో రైలు కచ్చితమైన లొకేషన్ వివరాలు తెలుస్తాయి. ఇంకా పెద్ద రైల్వే యార్డుల్లో సిగ్నల్ సమాచారాన్ని మరింత మెరుగ్గా అందించడం, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ద్వారా స్టేషన్- టు- స్టేషన్ కమ్యూనికేషన్ సులభతరం అవడం వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఈ వ్యవస్థను ఇప్పటికే ఉన్న ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌తో నేరుగా అనుసంధానం చేయొచ్చని వెల్లడించారు. మొత్తంగా ఇలా నాలుగు లైన్ల విస్తరణతో పాటు కవచ్ వంటి భద్రతా వ్యవస్థల అమలు ద్వారా దేశంలోని అత్యంత రద్దీ రైలు మార్గాల్ని అధిక సామర్థ్యం, మెరుగైన భద్రత, తక్కువ రవాణా ఖర్చులతో కూడిన రైల్వే నెట్‌వర్క్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది.

## పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు

రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లో అధికార బీజేపీ, సమాజ్‌వాదీ పార్టీల మధ్య హామీల పోరు తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో మూడోసారి పీఠాన్ని దక్కించుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యూహాలు రచిస్తుండగా... ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలను గుప్పిస్తోంది. యోగి ఆదిత్యనాథ్ మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కీలక ప్రకటనలు చేశారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, 12వ తరగతి పూర్తయిన 25 లక్షల మంది బాలికలకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందిస్తామని ప్రకటించారు. వీటితో పాటు 'రాణి లక్ష్మీబాయి పథకం' ద్వారా విద్యార్థినులకు 50 వేల ఉచిత స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తూ అఖిలేశ్ యాదవ్ 'స్త్రీ సమ్మాన్ సమృద్ధి యోజన' వేదికగా 10 భారీ హామీలతో ముందుకు వచ్చారు. పేద మహిళలకు ఏటా రూ. 40 వేలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ మొత్తాన్ని పెంచుతామని మాటిచ్చారు. ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, ప్రతి నెలా 2 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులు, వితంతువులు, నిరుపేదలకు శాశ్వత గృహాల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. విద్యా రంగానికి సంబంధించి 12వ తరగతి బాలికలకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి ఫీజు మాఫీ, ప్రైవేట్ బడుల్లో సగం ఫీజు భరిస్తామని తెలిపారు. ప్రతి తహసీల్‌లో పీజీ కళాశాల, జిల్లాకో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు, మూతపడిన 26 వేల పాఠశాలలను తిరిగి తెరిపిస్తామని, మహిళలపై నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను నెలకొల్పుతామని వెల్లడించారు.

# సర్కార్ బడి బాలికల స్టార్టప్ కంపెనీ- రూ.1 లక్ష పెట్టుబడితో హెయిర్ ఆయిల్ బిజినెస్

బడిలో ఉపాధ్యాయుడు ఇచ్చిన చిన్న ఛాలెంజ్, తల్లి ఇంట్లో తయారుచేసే ఆయుర్వేద కేశ తైలం (హెర్బల్ హెయిర్ ఆయిల్) ఈ రెండూ కలిసి నలుగురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులను చిన్న వయసులోనే మహిళా పారిశ్రామికవేత్తలుగా మార్చేశాయి. హరియాణా యమునానగర్ జిల్లా లహర్‌పుర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 నుంచి 17 సంవత్సరాల వయసున్న నలుగురు బాలికలు సియా, రేణుక, నాన్సీ, దివ్య చదువుకుంటూనే సొంతంగా వ్యాపారం ప్రారంభించారు. హర్వోల్ అనే స్టార్టప్ ప్రారంభించి ఇదే బ్రాండ్ పేరుతో హెర్బల్ హెయిర్ ఆయిల్ బిజినెస్ స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఏకంగా ఆస్ట్రేలియా, ఇటలీ వంటి దేశాలకు కూడా తమ ఉత్పత్తుల్ని ఎగుమతి చేస్తున్నారు. చదువుతో పాటు రోజూ సుమా గంట సమయం తమ స్టార్టప్ కోసం కేటాయిస్తున్నారు.

**వీరి ప్రయాణం ఎలా మొదలైందంటే?**

2025 నవంబర్‌లో ఈ విద్యార్థినుల ప్రయాణం మొదలైంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనల్ని ప్రోత్సహించడానికి ఉపాధ్యాయుడు కన్వల్ జీత్ 'కుశాల్ బిజినెస్ ఛాలెంజ్' గురించి వివరించారు. అప్పుడే చిన్న పిల్లల్లో కూడా జుట్టు తెల్లబడటం వంటి సమస్యలు ఎక్కువగా ఉండటాన్ని గమనించిన విద్యార్థిని సియా- తన తల్లి రీనా దేవి ఇంట్లో తయారుచేసే మూలికా నూనె (హెర్బల్ ఆయిల్) గురించి ప్రస్తావించింది. నేచురల్ ఆయిల్‌కు మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని భావించిన ఆ టీచర్, ఆ హోమ్ రెమెడీని బ్రాండెడ్ ప్రొడక్ట్‌గా మార్చమని ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే సహజమైన హెయిర్ ఆయిల్ తయారు చేయాలనే ఆలోచనతో నలుగురు బాలికలు కలిసి ప్రొడక్ట్‌ను అభివృద్ధి చేశారు. వినియోగదారుల నుంచి కూడా మంచి స్పందన రావడంతో తర్వాత హెర్బల్ షాంపూ, హెయిర్ సీరమ్‌ను కూడా తమ ప్రొడక్ట్స్ జాబితాలో చేర్చారు. ప్రస్తుతం హెర్బల్ హెన్నాను కూడా తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**పోటీల్లో సత్తా చాటి రూ. 1 లక్ష గెల్చుకున్నారు!**

కుశాల్ బిజినెస్ ఛాలెంజ్‌లో ఈ హర్వోల్ ఆయిల్ టీమ్- స్కూల్, బ్లాక్, జిల్లా స్థాయిల్లో మొదటి స్థానాన్ని సాధించింది. రాష్ట్ర స్థాయిలో కూడా టాప్- 10 లో నిలిచింది. ఈ క్రమంలో ఆ బాలికలకు మొత్తం రూ. 1 లక్ష ప్రైజ్‌మనీ లభించింది. రేణుక తెలిపిన వివరాల ప్రకారం- జిల్లా స్థాయిలో రూ. 25 వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 75 వేలు వచ్చాయి. ఈ మొత్తాన్ని ఎవరికి వారు ఖర్చు చేయకుండా వ్యాపారంలోనే పెట్టుబడి పెట్టారు. మొదట ఇంట్లోనే ఉత్పత్తులు తయారు చేసి ప్యాక్ చేసేవారు. అమ్మకాలు పెరగడంతో ఇప్పుడు ఒక షాప్‌ను అద్దెకు తీసుకొని అక్కడి నుంచి ప్రొడక్ట్స్ తయారీ, వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

**గ్రామాల్లో ప్రచారం- సోషల్ మీడియాలో మార్కెటింగ్**

ప్రారంభంలో ఈ బాలికలకు తమ ప్రొడక్ట్స్‌ను విక్రయించడం అంత సాఫీగా ఏం సాగలేదు. నాన్సీతో పాటు టీమ్ సభ్యులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి హెర్బల్ ఉత్పత్తుల తయారీ విధానం, అందులో ఉపయోగించే పదార్థాల గురించి ప్రజలకు వివరించారు. తర్వాత స్థానిక చిన్న దుకాణాలను సంప్రదించి తమ ఉత్పత్తుల్ని విక్రయించడం ప్రారంభించారు. క్రమంగా కస్టమర్ల నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో హర్వోల్ ఉత్పత్తులకు గుర్తింపు పెరుగుతూ వచ్చింది. బాలికలు సోషల్ మీడియాలో హర్వోల్ పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజీని కూడా క్రియేట్ చేశారు. ఇక్కడ ప్రొడక్ట్స్ ఫొటోలు, వివరాలు, కస్టమర్లు అభిప్రాయాల్ని పంచుకోవడం ద్వారా కొత్త వినియోగదారుల్ని ఆకర్షిస్తున్నారు. హర్వోల్ ఉత్పత్తులకు విదేశాల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఒక కస్టమర్ ఈ హర్వోల్ ప్రొడక్ట్‌ను ఆస్ట్రేలియాలో ఉన్న తన బంధువులకు పంపించారు. అక్కడ కూడా ఈ హెయిర్ ఆయిల్‌కు వస్తున్న స్పందనతో బాలికలపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా ఇటలీ నుంచి కూడా ఆర్డర్ వచ్చినట్లు సియా తెలిపింది. 2025 నవంబరులో తమ వ్యాపారం ప్రారంభమైనప్పటి నుంచి హర్వోల్ ద్వారా దాదాపు రూ. 1 లక్ష ఆదాయం వచ్చిందని దివ్య చెప్పింది. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆర్డర్లు కూడా క్రమంగా పెరుగుతున్నాయని పేర్కొంది. సియా తల్లి రీనా దేవి కూడా వారి సక్సెస్ గురించి మాట్లాడారు. 'నేనేదో ఇంటి అవసరాల కోసం, ఇరుగు పొరుగు వారి కోసం మాత్రమే ఈ నూనెను చేసేదాన్ని. నా కూతురు, ఆమె స్నేహితులు ఈ చిట్కాను పెద్ద బిజినెస్ ఐడియాగా మార్చి విజయం సాధించడం నాకెంతో గర్వకారణంగా ఉంది.' అని సంతోషం వ్యక్తం చేశారు.

## నేపాల్ ప్రధాని బాలెన్ షాతో మాట్లాడిన మోదీ



పొరుగుదేశం నేపాల్‌లో భారీ వరదలు బీభత్సం సృష్టించాయి. టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో బుధవారం ఉదయం ఒక్కసారిగా వరద ఉద్ధృతి పెరగడంతో భారీ నష్టం సంభవించింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలు నీట మునిగాయి. కీలక మౌలిక వసతులు దెబ్బతిన్నాయి. పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు వరద ప్రభావానికి గురయ్యాయి. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన అన్ని సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

**నేపాల్ ప్రధానికి మోదీ ఫోన్**

భారీ వరదల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నేపాల్ ప్రధాని బాలేంద్ర షాతో ఫోన్‌లో మాట్లాడారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో నేపాల్ ప్రజలకు భారతీయులంతా అండగా ఉంటారని మోదీ హామీ ఇచ్చారు. నేపాల్‌కు అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సహాయక చర్యలు, సహాయ బృందాల సమన్వయంపై ఇరు దేశాల బృందాలు సన్నిహితంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**నేపాల్‌కు భారత్ సహాయం**

వరద బాధిత నేపాల్‌కు భారత్ అత్యవసర సాయాన్ని పంపేందుకు సిద్ధమైంది. భారత వాయుసేన విమానాల ద్వారా మందులు, ఆహార పదార్థాలు, ఇతర నిత్యావసర సామగ్రిని తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలలో భాగంగా ఈ సామగ్రిని పంపుతున్నారు. పరిస్థితిని బట్టి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బందిని కూడా నేపాల్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విపత్తు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు, రక్షణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**భారత్-నేపాల్ సరిహద్దులో అప్రమత్తత**

భారీ వరదల నేపథ్యంలో భారత్ కూడా అప్రమత్తమైంది. భారత్-నేపాల్ మధ్య ఉన్న 1,751 కిలోమీటర్ల అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సశస్త్ర సీమా బల్ (ఎస్?ఎస్?బీ) తన అన్ని విభాగాలను అప్రమత్తం చేసింది. సహాయ, రక్షణ చర్యల కోసం మొత్తం 18 బృందాలను మోహరించినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఏడు బృందాలను అత్యవసర పరిస్థితుల్లో రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచారు. కోషి, నారాయణి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ అంచనాల నేపథ్యంలో ఎస్ఎస్‌బీ అప్రమత్తంగా ఉంది. నేపాల్‌లోని చిన్న నదుల్లోనూ ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. భారత్‌లోనూ ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని ఘఘ్రా/కర్నాలి, మహాకాళీ నదీ వ్యవస్థలకు ఆనుకుని ఉన్న సున్నిత ప్రాంతాలపై నిఘా పెంచారు. వరద పరిస్థితులు, నీటి ప్రవాహాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**గల్లంతైన వారిలో భారతీయులు**

భారీ వరదల తర్వాత నేపాల్‌లో దాదాపు 400 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. వీరిలో 105 మంది భారతీయులు, 37 మంది ఎన్ఆర్ఐలు ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా టిబెట్ సరిహద్దుకు ఆనుకుని ఉన్న రసువా జిల్లాలో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. గ్రామాలు, రహదారులు, ఇతర కీలక మౌలిక వసతులు దెబ్బతినడంతో సహాయక చర్యలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారి కోసం అధికారులు గాలింపు, సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

**స్పందించిన కాంగ్రెస్**

ఇదిలా ఉండగా, నేపాల్ వరదల వల్ల జరిగిన ప్రాణనష్టం, విధ్వంసపై కాంగ్రెస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి సాధ్యమైనంత మానవతా సహాయాన్ని అందించాలని కేంద్రాన్ని కోరారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. వరదల్లో గల్లంతైన భారతీయులను గుర్తించి, వారి కుటుంబాలకు సహాయం అందించాలని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## కుప్పకూలిన ఇరాన్ కరెన్సీ.. ఒక డాలర్‌కు 20 లక్షల రియాల్స్!



ఇరాన్ కరెన్సీ రియాల్ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఫ్రీ మార్కెట్‌లో ఒక అమెరికా డాలర్ విలువ ఏకంగా 2 మిలియన్ల (20 లక్షల) ఇరానియన్ రియాల్స్‌కు చేరింది. అమెరికా విధించిన కఠిన ఆంక్షలు, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఈ పరిణామాలతో సుమారు 9.2 కోట్ల జనాభా ఉన్న ఆ దేశంలో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. అల్ జజీరా ప్రచురించిన ఒక కథనం ప్రకారం, దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్జాతీయ ఆంక్షలు, ముఖ్యంగా అణు కార్యక్రమంపై విధించిన ఆంక్షలు ఇప్పటికే ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచాయి. దీనికి తోడు, ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధం పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆ కథనం పేర్కొంది. కరెన్సీ విలువ పడిపోవడంతో దేశంలో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. ఈ కరెన్సీ పతనం సామాన్యుడి జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. యుద్ధానికి ముందు 2 మిలియన్ల రియాల్స్‌కు దాదాపు 4 కిలోల టమాటాలు, అర కిలో చికెన్, లీటర్ వంట నూనె వచ్చేవి. కానీ ఇప్పుడు అవే డబ్బులకు వాటిలో సగం కూడా రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. టమాటాల ధర 71 శాతం, చికెన్ ధర 74 శాతం, వంట నూనె ధర 177 శాతం పెరిగాయి. నిత్యావసరాలకే ఈ పరిస్థితి ఉంటే, మందుల ధరల పెరుగుదల మరింత తీవ్రంగా ఉంది. ఉదాహరణకు, ఇన్సులిన్ ధర 642 శాతం పెరిగింది. ధరల పెరుగుదలతో ప్రజలు మాంసం, చికెన్, కొత్త బట్టలు వంటివి కొనడం పూర్తిగా తగ్గించుకున్నారు. ప్రభుత్వ కనీస వేతనం నెలకు సుమారు 166 మిలియన్ రియాల్స్ (దాదాపు 82 డాలర్లు) ఉండగా, ఖర్చులు మాత్రం ఆకాశాన్నంటాయి. టెహరాన్‌లోని ఒక రిటైల్ వ్యాపారి తన అమ్మకాలు 40 శాతం పడిపోయాయని, చాలా వ్యాపారాలు మూతపడే ప్రమాదంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక ఆంక్షలు, యుద్ధం వల్ల దెబ్బతిన్న ఉత్పత్తి, అమెరికా నౌకాదళ దిగ్బంధనం, అంతర్జాతీయ మార్కెట్లకు దూరం కావడం వంటివి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. నెల జీతంతో నెల రోజుల అవసరాలు ఎంతవరకు తీరుతాయన్నదే ఇప్పుడు ఇరాన్ ప్రజల ముందున్న అతిపెద్ద ప్రశ్నగా మారింది. కాగా, ఇరాన్‌లో పెద్ద సంఖ్యలను సులభంగా చెప్పేందుకు 10 రియాల్స్‌ను ఒక "టోమన్"గా వ్యవహరిస్తుంటారు.

# గెలుపు ముంగిట భారత్!

- తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 290
- ఫాలో ఆన్ ఆడుతున్న శ్రీలంక
- 16 పరుగుల ఆధిక్యంలో శ్రీలంక
- సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్



శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది. అయితే వర్షం ముప్పు పొంచి ఉండటం టీమిండియాను ఆందోళనకు గురిచేస్తోంది. వర్షం కరుణిస్తే విజయం భారత్ సొంతమవ్వనుంది. అంతకుముందు 265/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 89.4 ఓవర్లలో 290 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్ సోనాల్ దినుషా(162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 103) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శ్రీలంక చివరి రెండు వికెట్లను అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ దక్కించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ(3/52), మానవ్ సుతార్(3/85) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. ఓవర్‌నైట్ స్కోర్‌కు శ్రీలంక 25 పరుగులు మాత్రమే జోడించింది. ఈ టెస్ట్ విజయంపై ఫోకస్ పెట్టిన భారత్ వ్యూహాత్మకంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించకుండా శ్రీలంకను ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే శ్రీలంకకు సిరాజ్ గట్టి షాకిచ్చాడు. లాహిరు ఉడానా(3)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. పసిందు సూర్యబండార, కామిల్ మిశ్రా ఆచితూచి ఆడారు. 58 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని జడేజా విడదీసాడు. కామిల్ మిశ్రా(32)ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి కామిందు మెండిస్ రాగా.. శ్రీలంక 83/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. సెకండ్ సెషన్‌లో శ్రీలంక ఆధిపత్యం చెలాయించింది. సూర్య బండార, కామిందు మెండీస్ ఆచితూచి ఆడారు. ఈ ఇద్దరూ సాధికారికంగా బ్యాటింగ్ చేస్తూ..భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. పసిందు సూర్యబండార 78 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. కామిందు మెండీస్ 87 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 115 పరుగుల భారీ భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. శుభ్‌మన్ గిల్ స్టన్నింగ్ క్యాచ్‌తో కామిందు మెండీస్‌ను పెవిలియన్ చేర్చాడు. ఈ వికెట్‌తో ప్రసిధ్ కృష్ణ మ్యాచ్‌ను భారత్‌వైపు తిప్పాడు. కెప్టెన్ ధనంజయ డిసిల్వా క్రీజులోకి రాగా.. శ్రీలంక 199/3 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్‌లో భారత బౌలర్లు నిప్పులు చెరిగారు. ఆచితూచి ఆడిన ధనంజయ డిసిల్వా(23)తో పాటు సెంచరీ దిశగా సాగిన పసిందు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92)ను మానవ్ సుతార్ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లాను సరాన్ష్ జైన్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. సోనాల్ దినుషా, కేశర నువాంత మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

# ఆసియా గేమ్స్ క్రికెట్ షెడ్యూల్ విడుదల

## సెప్టెంబర్ 18న టీమ్ఇండియా మహిళలు మొదటి మ్యాచ్



2026 ఆసియా గేమ్స్? నుంచి అదిరే అప్డేట్ వచ్చింది. జపాన్ వేదికగా జరగనున్న ఈ గేమ్స్?లో క్రికెట్ పోటీలకు సంబంధించిన షెడ్యూల్? విడుదలైంది. ముందుగా మహిళల జట్ల మధ్య పోటీలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పురుషుల కాంపిటీషన్ ఉండనుంది. ఈ మ్యాచ్?లన్నింటినీ జపాన్?లోని కొరోగి అథ్లెటిక్ పార్క్?లో నిర్వహించనున్నారు. మహిళల క్రికెట్ పోటీల్లో భారత్, శ్రీలంక, జపాన్, మలేసియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా, థాయ్?లాండ్? జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్?లు సెప్టెంబర్ 17న షురూ కానుండగా, టీమ్ఇండియా మహిళలు తమ మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 18న ఆడనుంది. ఈ మ్యాచ్ జపాన్‌తో జరగనుంది.ఆ తర్వాత 20, 22 తేదీల్లోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్?లు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 22న జరుగుతుంది, అలాగే కాంస్య పతక పోరు కూడా అదే రోజు ఉంటుంది. ఈ పోటీల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు బరిలోకి దిగనుంది. గత సీజన్?లో గోల్డ్ మెడల్ సాధించిన టీమ్ఇండియా మరోసారి అదే ప్రదర్శనను రిపీట్ చేయాలని ఆశిస్తోంది. పురుషుల క్రికెట్ పోటీల్లో భారత్?తోపాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు టోర్నమెంట్‌లో నేరుగా అర్హత సాధించాయి. ఈ జట్లు నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడుతాయి. మరోవైపు, ఆఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్ టీమ్స్?ను 'గ్రూప్ సీ'లో ఉంచారు. హాంకాంగ్, చైనా, మలేసియా, ఒమన్ జట్లను 'గ్రూప్ డీ'లో చేర్చారు. ఈ గ్రూపులలో విజేతలుగా నిలిచిన జట్లు, క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న జట్లతో తలపడతాయి. గ్రూప్ స్టేజ్?లో ఓడిపోయిన జట్లు పోటీ నుంచి నిష్క్రమిస్తాయి. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 24న ప్రారంభమవుతాయి. ముందుగా గ్రూప్ ఏ, గ్రూప్ బీలోని జట్లు పోటీపడతాయి. ఆ తర్వాత భారత 28న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అయితే అది క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కాబట్టి ప్రత్యర్థి ఎవరో ఇంకా తేలలేదు. అయితే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఈ పోటీలో ఆడనుంది. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.



# 44 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టిన సోనాల్ దినుషా

**కొలంబో, ఆగస్టు 26:** శ్రీలంక యువ బ్యాటర్ సోనాల్ దినుషా భారత జట్టుపై అద్భుత ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులతో సెంచరీ సాధించిన ఆయన, టీమిండియాపై తన కెరీర్‌లోని తొలి రెండు టెస్టుల్లోనూ శతకాలు బాదిన రెండో శ్రీలంక ఆటగాడిగా 44 ఏళ్ల నాటి రికార్డును సమం చేశాడు. అంతకుముందు 1982లో శ్రీలంక దిగ్గజ ఆటగాడు దులీప్ మెండిస్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అలాగే ప్రపంచ క్రికెట్‌లో భారత్‌పై తొలి రెండు టెస్టుల్లో సెంచరీలు చేసిన 8వ బ్యాటర్‌గా దినుషా నిలిచాడు. ఈ సిరీస్‌లో దినుషా బ్యాటింగ్ శైలి భారత బౌలర్లకు పెద్ద సవాలుగా మారింది. గాలే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 100 పరుగులు, తర్వాతి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేసిన ఆయన, ఇప్పుడు కొలంబో టెస్టులోనూ 162 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 103 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. 2026 సంవత్సరంలో టెస్టుల్లో అత్యుత్తమ నిలకడ ప్రదర్శించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. అయినప్పటికీ, భారత్ తొలి ఇన్నింగ్స్ 503/9 (డిక్లేర్డ్) పరుగులకు సమాధానంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులకే ఆలౌట్ కావడంతో టీమిండియా ఫాలోఆన్ విధించింది.



# చెస్ విన్నర్స్ నిదీష్, యశ్వి

**హైదరాబాద్:** తెలంగాణ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్‌లో మాస్టర్ నిదీష్ శ్యామల్, యశ్వి జైన్ విజేతలుగా నిలిచారు. బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీలో భాగంగా బాయ్స్ కేటగిరీలో 174 మంది, గర్ల్స్ విభాగంలో 48 మంది తలపడ్డారు. బాయ్స్ నుంచి నిదీశ్ 6 పాయింట్లతో చాంపియన్‌షిప్‌ను గెలుచుకోగా గర్ల్స్ విభాగంలో యశ్వి (5 పాయింట్లతో) విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో గెలిచిన ప్లేయర్లు జమ్మూకశ్మీర్‌లో జరుగబోయే జాతీయ అండర్-17 చెస్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించనున్నారు.






# జైస్వాల్‌నే కాదు వైభవ్‌ని కూడా శిక్షించాల్సిందే..

## టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్

కొలంబోలో జరుగుతున్న 2వ టెస్ట్ తొలి రోజు టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్, అసిత ఫెర్నాండో మధ్య జరిగిన వాగ్వాదం క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీసింది. భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 17వ ఓవర్లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత జైస్వాల్ అతడి వైపు వెళ్లగా ఇద్దరి మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఫెర్నాండో తన తలను జైస్వాల్ వైపు కదిలించాడు. జైస్వాల్ కూడా ముందుకు వంగడంతో ఇద్దరి తలలు తాకాయి. ఘటనపై ఐసీసీ చర్యలు తీసుకుని ఇద్దరికీ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఒక్కొక్కరికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మంజ్రేకర్ మాత్రం ఈ శిక్ష సరిపోదని అభిప్రాయపడ్డారు. మైదానంలో శారీరకంగా తాకడం వంటి ఘటనలకు కఠినమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన గత ఘటనను మంజ్రేకర్ ప్రస్తావించారు. ఈ ఏడాది జరిగిన ఏ జట్ల ట్రై-సిరీస్‌లో భారత్ ఏ తరపున ఆడిన వైభవ్.. శ్రీలంక ఏ ఆటగాళ్లతో ఘర్షణకు దిగిన ఘటనను ఆయన గుర్తుచేశారు. ఐసీసీ, బీసీసీఐ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంజ్రేకర్ కోరారు. యువ ఆటగాళ్లకు ఇటువంటి ప్రవర్తనను ఉపేక్షించడం సరైన సందేశం కాదని ఆయన పేర్కొన్నారు. ఎక్స్‌లో మంజ్రేకర్ స్పందిస్తూ ఐసీసీ, బీసీసీఐని ఉద్దేశించి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "వైభవ్ ఫర్ ఇండియా ఏ ఇటీవల.. ఇప్పుడు జైస్వాల్.. ఇలాంటి ప్రవర్తన నుంచి తప్పించుకునేలా చేస్తే, అదే ప్రవర్తనను మళ్లీ చేయడానికి వారికి అలవాటు పడేలా చేసినట్టే" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు క్రీడకు మంచిది కాదని, ఆటగాళ్ల భవిష్యత్తుపైనా ప్రభావం చూపొచ్చని మంజ్రేకర్ అభిప్రాయపడ్డారు. శారీరక ఘర్షణలు జరిగినప్పుడు కఠినమైన శిక్షలు ఉండాలని ఆయన సూచించాడు. రెండో రోజు ఆట ప్రారంభానికి ముందు జైస్వాల్ తన చర్యను సమర్థించుకున్నాడు. "అతను ఏం అన్నాడో మీకు తెలియకపోతే తీర్పు ఇవ్వొద్దు. ఎవరైనా హద్దు దాటితే వారికి తెలియజేయాలి. ఇది భారత్.. మేం పోరాడతాం, సమాధానం ఇస్తాం" అని చెప్పుకొచ్చాడు. జైస్వాల్, ఫెర్నాండోలకు జరిమానాతో పాటు డీమెరిట్ పాయింట్లు పడినా, మంజ్రేకర్ మాత్రం మరింత కఠిన చర్యల అవసరాన్ని ముందుకు తెచ్చారు. వైభవ్ సూర్యవంశీ ఘటనను కలిపి చూస్తే, యువ ఆటగాళ్ల ప్రవర్తనపై క్రికెట్ బోర్డులు ఎలాంటి సందేశం ఇవ్వాలన్న ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది.



## సంపాదకీయం

# తీపి కరవు!


ఈ ఏడాది భారత్ పండుగల సీజన్‌ను చేదు–తీపి కలగలిపిన అనుభూతితో స్వాగతించనుంది. పండుగల వేడుకల్లో అనివార్యమైన స్వీట్లకు కీలక ముడిపదార్థమైన చక్కెర ధర శరవేగంగా పెరుగుతుండటంతో, నియంత్రించేందుకు కేంద్రం వరుస చర్యలు ప్రకటించాల్సి వచ్చింది. గత కొద్దివారాల్లో, హోల్‌సేల్ వ్యాపారులకు కఠినమైన నిల్వ పరిమితులు విధించడం, నిల్వ వ్యవధిని తగ్గించడం, దాదాపు దశాబ్దం తర్వాత తొలిసారిగా సుంకరహిత దిగుమతులను అనుమతించడం వంటి చర్యలు తీసుకున్నారు. అయితే, సామాన్య భారతీయుడి జేబుపై వీటి ప్రభావం ఇంకా కనిపించలేదు. జులై 20న కిలో రూ.48.18గా ఉన్న రిటైల్ చక్కెర ధర, ఆగస్టు 20 నాటికి రూ.55.70కి ఎగబాకగా, ఆగస్టు చివరినాటికి కొన్నిచోట్ల రూ.65కి చేరింది –అంటే, కేవలం ఒక్క నెలలోనే కిలోకు రూ.20 పెరిగింది. ఈ ఆగస్టులో దేశవ్యాప్త సగటు రిటైల్ ధర, గత ఆగస్టుకంటే దాదాపు 35 శాతం, గత నెలకంటే 30 శాతం అధికంగా ఉంది. హోల్‌సేల్ ధరలు కూడా ఇదే స్థాయిలో ఎగబాకాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకల్లో ఎక్స్–ఫ్యాక్టరీ ధరలు ఆగస్టు 1న కిలోకు రూ.45–47 ఉండగా, ఆగస్టు 20నాటికి రూ.57–64కు చేరాయి.

నాలుగేళ్ల క్రితం నమోదైన దశాబ్ద గరిష్ఠస్థాయి 3.7 కోట్ల టన్నుల నుంచి, భారత చక్కెర ఉత్పత్తి క్రమంగా పడిపోతూ వచ్చిందన్నదే ఈ చేదు నిజం. ఈ ఏడాది తొలుత 3.43 కోట్ల టన్నులుగా అంచనా వేసిన ఉత్పత్తిని, ఇప్పుడు 3.06 కోట్ల టన్నులకు తగ్గించారు. ఇది గత ఏడాదిస్థాయికి దగ్గరగానే ఉంది. ఇథనాల్ ఉత్పత్తి ధరల పెరుగుదలకు కారణం కాదని ప్రభుత్వం గట్టిగా వాదిస్తోంది. ఇథనాల్ కోసం చక్కెరను మళ్లించే వాటా 2022–23లో 12 శాతం నుంచి 2025–26కి 9 శాతానికి తగ్గిందని, ప్రస్తుతం భారత ఇథనాల్‌లో దాదాపు మూడొంతులు చెరకు నుంచి కాకుండా ధాన్యం (ప్రధానంగా మొక్కజొన్న) నుంచే వస్తోందని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే, ఏప్రిల్ 1 నుంచి ఏమాత్రం సంప్రదింపులు లేకుండా అమల్లోకి తెచ్చిన ఈ–20 పెట్రోల్ విధానం, వినియోగానికి అందుబాటులో ఉండే చక్కెర పరిమాణంపై ప్రభావం చూపకమానదు. కొరత ఏమీలేదని ఖండిస్తూ, సోమవారం భారత చక్కెర మిల్లుల సంఘం (ఇస్మా), వ్యాపారుల ఊహాజనిత కొనుగోళ్లే ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించింది. అయితే, 2026 తొలినాళ్లలోనే ఎల్ నినో ప్రేరిత అంతరాయాలు ఊహించినా, నీటిపై అధికంగా ఆధారపడే ఈ పంట సమృద్ధిగా పండుతుందని ప్రభుత్వమే అంచనా వేసినప్పుడు, భారీస్థాయి కొనుగోలుదారులు ముందుజాగ్రత్తగా నిల్వ చేసుకోవడాన్ని తప్పుపట్టడం కష్టమే. ఎర్ర కుళ్లు తెగులు (రెడ్ రాట్), కాండం తొలుచు పురుగు (టాప్ బోరర్) వల్లే పంట నష్టం జరిగిందని కేంద్రం అధికారికంగా నిందించింది.

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ చక్కెర సరఫరా ఒత్తిడి తక్కువేమీ కాదు. జూన్ 30న టన్నుకు 474 డాలర్లుగా ఉన్న అంతర్జాతీయ ధర, ఆగస్టు 20నాటికి 552 డాలర్లకు (16 శాతానికి పైగా పెరుగుదల) చేరింది. 2026–27లో ప్రపంచవ్యాప్తంగా 33 లక్షల టన్నుల కొరత ఏర్పడనుందని అంచనా. దేశీయంగా, ఆగస్టు 1నుంచి నవంబర్ 30 వరకూ డీలర్లపై నిల్వ పరిమితులు విధించిన ప్రభుత్వం, వాటిని మరింత కఠినతరం చేసింది. నెలకు 10 టన్నులకు మించి చక్కెర డీల్ చేసేవారు 15 రోజులకు మించి నిల్వ ఉంచకూడదు. అక్టోబర్ 10–15 రోజుల ముందుగానే క్రషింగ్ సీజన్‌ను ప్రారంభించాలని, తమిళనాడు, కర్ణాటకల్లో ఇప్పటికే ప్రత్యేక క్రషింగ్ మొదలుపెట్టామని ఇస్మా అధ్యక్షుడు నిరాజ్ శిర్గావ్కర్ వెల్లడించారు. దీనివల్ల అక్టోబర్ ఉత్పత్తి సాధారణంగా ఉండే 4 లక్షల టన్నులనుంచి 10 లక్షల టన్నులకు పెరుగుతుందని అంచనా. 10 లక్షల టన్నుల ముడి చక్కెర దిగుమతికి సుంకరహిత అనుమతి ఇవ్వడం, నిల్వ పరిమితులు, క్రషింగ్ సీజన్ ముందస్తు ప్రారంభం –ఇవన్నీ ప్రస్తుత తాత్కాలిక ధరల పెరుగుదలను నియంత్రించడానికి బహుళ మార్గాలను అందిస్తున్నాయని, దాదాపు 35 లక్షల టన్నుల ముగింపు నిల్వలతో దేశీయ లభ్యతపై విశ్వాసంగా ఉన్నామని శిర్గావ్కర్ పేర్కొన్నారు. అయితే, ఇక్రా అంచనా ప్రకారం, 2026 సెప్టెంబర్ నాటికి ముగింపు నిల్వలు గత ఏడాది 53 లక్షల టన్నుల నుంచి 43 లక్షల టన్నులకు పడిపోనున్నాయి –ఇది కేవలం రెండు నెలల దేశీయ వినియోగానికి సరిపడేంతే.

ఆహార ద్రవ్యోల్బణం ప్రభుత్వాలనే కూలదోసిన చరిత్ర ఉన్న ఈ దేశంలో, పంట ఉత్పత్తి అంచనాలను మరింత పారదర్శకంగా, కచ్చితంగా రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చక్కెర ధర పెరిగినా మధుమేహ వ్యాధిగ్రస్తులైన అత్యధిక భారతీయులపై ప్రభావం ఉండదన్న బిహార్ మంత్రి శ్రావణ్ కుమార్ వ్యాఖ్య, హేతువిరుద్ధమైన ప్రకటనల జాబితాలో చేరాల్సిందే –ఎందుకంటే చక్కెర కేవలం మధుమేహ వ్యాధిగ్రస్తులు మాత్రమే వినియోగించేది కాదు, ఇది కోట్లాది కుటుంబాల నిత్యావసర వస్తువు. ముఖ్యంగా పండుగల సీజన్‌లో దీని అవసరం మరింత పెరుగుతుంది. ఉల్లిపాయల ధరలు కూడా పెరుగుతున్నాయన్న విషయాన్ని గమనించాలి. అంటే, చక్కెర ఒక్కటే కాదు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విస్తృత సమస్యగా మారుతోంది. ప్రస్తుతానికి, అక్టోబర్ మధ్యనాటికి కొత్త క్రషింగ్ సీజన్ ప్రారంభమైతేనే చౌకైన చక్కెర లభించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, అప్పటికల్లా భారత్ పండుగల సందడిలో పూర్తిగా మునిగిపోయి ఉంటుంది. దసరా, దీపావళివంటి పండుగలకు అవసరమైన స్వీట్లు, పిండివంటల కోసం ఇప్పటికే అధిక ధరలకే చక్కెర కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. రైతులకు 97 శాతం బకాయిలు చెల్లించామని ప్రభుత్వం చెబుతున్నా, వినియోగదారుడి జేబుకు మాత్రం ఈ పండుగల సీజన్ మరింత భారంగా మారనుంది. దీర్ఘకాలికంగా, ఇథనాల్ కార్యక్రమం చక్కెర మిల్లుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సాయపడినా, స్వల్పకాలిక ధరల ఒడిదొడుకులను నియంత్రించడంలో ప్రభుత్వం మరింత ముందుచూపుతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పంట వ్యాధులు, వాతావరణ మార్పులు, డిమాండ్–సరఫరా అంచనాల్లో కచ్చితత్వం లేకపోవడంవంటి అంశాలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత విధాన నిర్ణేతలదే. చక్కెర ధరల సంక్షోభం కేవలం ఒక పంట సమస్య కాదు, పారదర్శక అంచనాలు, ముందుచూపు లేమి ఫలితం. పండుగలవేళ ప్రజల నోటి తీపిని కాపాడాల్సిన బాధ్యత, కేవలం దిగుమతులు, నిల్వ పరిమితులతో కాకుండా, దీర్ఘకాలిక విధాన స్పష్టతతోనే నెరవేరుతుంది!

## పనికొచ్చే పలుకు



# పూర్తి హృదయంతో ప్రయత్నించండి

జీవితంలో దేన్నీ బలవంతంగా సాధించలేం. చాలామందికి ఎదురయ్యే సమస్యలు, వారు సరిగ్గా కష్టపడకపోవడం వల్ల రావు. తమకు నిజంగా ఏం కావాలో స్పష్టత లేకపోవడంవల్లే వస్తాయి. మీ లక్ష్యమేంటో మీకు స్పష్టంగా తెలిస్తే, జీవితం దానంతటదే ఆ దిశగా సాగిపోతుంది. మీరు సోమరి కాదు, కేవలం అరకొర మనసుతో ప్రయత్నిస్తున్నారంతే. పూర్తి హృదయంతో ప్రయత్నించండి, విజయం మీ సొంతమవుతుంది.

కెనడియన్ రచయిత, లీడర్‌షిప్ నిపుణుడు రాబిన్ శర్మ ఒక ప్రసిద్ధ మాట చెప్పారు: Clarity precedes success. అంటే, స్పష్టతే విజయానికి ముందు వస్తుంది. ఈ చిన్న వాక్యంలో లోతైన సత్యం దాగివుంది. మనం ఎక్కడికి వెళ్లాలో స్పష్టంగా తెలియకుండా, ఎంత వేగంగా పరుగెత్తినా ప్రయోజనం ఉండదు. చాలామంది "నేను చాలా కష్టపడుతున్నాను, కానీ ఫలితాలు రావడం లేదు" అని ఫిర్యాదు చేస్తుంటారు. కానీ నిజం చెప్పాలంటే, పురోగతి లేకపోవడానికి కారణం కష్టం లేకపోవడం కాదు, స్పష్టత లేకపోవడమే. మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారో, ఎక్కడి నుంచి మొదలుపెడుతున్నారో స్పష్టంగా తెలుసుకోకుండా, సరైన దిశలో వెళ్తున్నారని నిర్ధారించుకోవడం అసాధ్యం.

ఈ సూత్రం వెనుక ఉన్న మనస్తత్వ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. మెదడు ఒక లక్ష్యాన్ని స్పష్టంగా గుర్తించినప్పుడు, దాన్ని సాధించడానికి అవసరమైన అవకాశాలను, వనరులను గుర్తించే సామర్థ్యం పెరుగుతుంది. దీన్నే మనస్తత్వ శాస్త్రంలో 'రెటిక్యులర్ యాక్టివేటింగ్ సిస్టమ్' అంటారు. లక్ష్యం అస్పష్టంగా ఉంటే, మెదడు దేనిపై దృష్టి పెట్టాలో నిర్ణయించుకోలేక, శక్తిని వృథా చేస్తుంది. ఇది ఖచ్చితంగా అరకొర ప్రయత్నానికి దారితీస్తుంది. ఎందుకంటే మనసు పూర్తిగా ఒక దిశలో కేంద్రీకృతం కాకుండా, అనేక దిక్కుల్లో చెదిరిపోతుంది. దీనికి విరుద్ధంగా, లక్ష్యం స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రతి చర్యా ఆ దిశగానే కేంద్రీకృతమై, సహజంగానే పూర్తి హృదయపూర్వక ప్రయత్నం సాధ్యమవుతుంది.


ఈ సూత్రాన్ని నిత్యజీవితంలో అన్వయించుకోవడానికి కొన్ని ఆచరణాత్మక మార్గాలు ఉన్నాయి. మొదటిది, మీ లక్ష్యాన్ని కాగితంపై స్పష్టంగా రాయండి. మనసులో మాత్రమే ఉంచుకుంటే అది అస్పష్టంగానే మిగిలిపోతుంది, రాతలో పెడితే అది నిర్దుష్ట రూపం దాల్చుతుంది. రెండోది, "నాకు ఏం కావాలి" అని మాత్రమే కాకుండా, "నాకు ఎందుకు ఇది కావాలి" అని కూడా ప్రశ్నించుకోండి. కారణం స్పష్టంగా ఉంటే ప్రేరణ దానంతటదే వస్తుంది. మూడోది, పెద్ద లక్ష్యాన్ని చిన్న చిన్న అడుగులుగా విభజించండి. అస్పష్టత తరచూ లక్ష్యం చాలా పెద్దదిగా, అస్పష్టంగా అనిపించడం వల్లే వస్తుంది. నాలుగోది, ప్రతిరోజూ మీ లక్ష్యాన్ని గుర్తుచేసుకుంటూ, దాని దిశగా ఒక్క చిన్న అడుగైనా వేయండి.

గుర్తుంచుకోండి –మీరు సోమరిగా భావించుకుని నిరుత్సాహపడకండి. బహుశా సమస్య మీ కృషిలో లేదు, మీ లక్ష్యంలో ఉన్న అస్పష్టతలోనే ఉండవచ్చు. ఒక్కసారి మీకు ఏం కావాలో పూర్తి స్పష్టత వస్తే, మీలో దాగివున్న శక్తి దానంతటదే బయటకు వస్తుంది. పూర్తి హృదయపూర్వక ప్రయత్నం సహజంగానే సాధ్యమవుతుంది. స్పష్టతే మీ మొదటి విజయం –దాన్ని సాధిస్తే, మిగతా విజయాలు వాటంతట అవే వెంబడిస్తాయి.

# ముందుంది.. ఎల్ నినో కల్లోలం!


పసిఫిక్ మహాసముద్రంపై బలపడుతున్న ఎల్ నినో, మరిచిపోలేని తీవ్ర వాతావరణ పరిస్థితిగా మారొచ్చని యూకే వాతావరణ శాఖ (మెట్ ఆఫీస్) హెచ్చరించింది. ఈ శక్తిమంతమైన వాతావరణ ఉత్పాతం ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలను పెంచి, తీవ్ర వాతావరణ ముప్పునకు దారితీయవచ్చని పేర్కొంది. దీనికి మానవ ప్రేరిత వాతావరణ మార్పులు తోడవడంతో, 1850 నుంచి రికార్డులు నమోదవుతున్న చరిత్రలోనే 2027వ సంవత్సరం అత్యంత అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఏడాదిగా నిలవనుందని మెట్ ఆఫీస్ హెచ్చరించింది. ప్రస్తుతం రికార్డు కలిగిన 2024ను ఇది అధిగమించనుంది. "ఇలాంటి పరిణామం ఎన్నడూ చోటుచేసుకోలేదని మనం గమనించాలి" అని యూకే మెట్ ఆఫీస్‌లో దీర్ఘకాలిక అంచనాల విభాగాధిపతి ప్రొఫెసర్ ఆడమ్ స్కెయిఫ్ చెప్పారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వాతావరణ సరళి మారుతున్న దాఖలాలు పెరుగుతున్నాయి. భారత్‌లో రుతుపవన వర్షాలు సాధారణం కంటే తక్కువగా ఉండగా, అట్లాంటిక్ మహాసముద్రంలో తుపానుల ప్రభావం తగ్గింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం మూడు తుపానులను మాత్రమే ప్రత్యేకించి గుర్తించారు. ఇండోనేసియాలో దీర్ఘకాలిక, తీవ్రమైన వేసవి కారణంగా కార్చిచ్చులు ఇప్పటికే విజృంభిస్తుండటం గమనార్హం. యూరప్‌లో ఈ వేసవిలో అనుభవించిన వడగాడ్పులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని గుర్తుచేస్తుండగా, ఈ భారీ ఎల్ నినో, వాతావరణ వ్యవస్థలో సహజ హెచ్చుతగ్గులు కూడా వాతావరణ మార్పుల ఒత్తిడికి తోడవుతున్నాయని గుర్తుచేస్తోందని మెట్ ఆఫీస్ చీఫ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ స్టీఫెన్ బెల్చర్ వ్యాఖ్యానించారు. యూకేలో భారీ వర్షాలు, తుపానులు వచ్చే ప్రమాదం ఉందని దీర్ఘకాలిక వాతావరణ అంచనాలు చూపుతున్నాయి.

ఎల్ నినో అనేది సహజంగా ఏర్పడే ఒక వాతావరణ సరళి. ప్రతి రెండునుంచి ఏడేళ్లకు ఒకసారి సంభవించే ఈ మార్పు ప్రభావం దాదాపు ఏడాదిపాటు ఉంటుంది. సాధారణంగా పసిఫిక్ మహాసముద్రంలో తూర్పునుంచి పడమర వైపు వీచే గాలులు (ట్రేడ్ విండ్స్) బలహీనపడటం ద్వారా వెచ్చని సముద్రపు జలాలను తూర్పు దిశగా తరలిస్తాయి. సముద్రం నుంచి వాతావరణంలోకి వేడి విడుదల కావడం వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. పసిఫిక్‌లోని కీలక ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సగటు కన్నా 0.5 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకన్నా ఎక్కువ ఉంటే శాస్త్రవేత్తలు దానిని ఎల్ నినోగా ప్రకటిస్తారు. ప్రస్తుత లెక్కల ప్రకారం ఇప్పుడు అక్కడ సగటు కన్నా 2 డిగ్రీల సెల్సియస్ పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది చివరినాటికి ఎల్ నినో గరిష్ఠస్థాయికి చేరుకునే సమయానికి అది 3 డిగ్రీల సెల్సియస్‌కు కూడా చేరుకోవచ్చని మెట్ కార్యాలయం తాజా అంచనాలు సూచిస్తున్నాయి. ఇది సాధారణ అంచనాలకు మించిన అసాధారణ సంకేతం. లోతైన సముద్రజలాల్లో ఉష్ణోగ్రతలు కొన్ని ప్రాంతాల్లో 100 మీటర్ల (330 అడుగులు) లోతులో సాధారణంకంటే దాదాపు 8 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉన్నాయి. ఇది ఎల్ నినోను మరింత తీవ్రతరం చేయవచ్చు. ఈ వెచ్చని నీరు ఒక రిజర్వాయర్‌గా పనిచేస్తూ ఎల్ నినో బలోపేతం కావడానికి అవసరమైన ఉష్ణశక్తిని అందించవచ్చు. "1950 నుంచి ఇలా ఎప్పుడూ జరగలేదు.



19వ శతాబ్దం నుంచి రికార్డులను పరిశీలించినా ఇదే శక్తిమంతమైంది. ఎల్ నినో బలపడేందుకు ఇంకా చాలా నెలల సమయం ఉంది, కాబట్టి ఇది రికార్డులు నమోదు చేయగలదని బలంగా నమ్ముతున్నాం" అని అమెరికా రీసెర్చ్ గ్రూప్ బెర్క్‌లే ఎర్త్ క్లైమేట్ సైంటిస్ట్ డా. జేక్ హాస్‌ఫాదర్ చెబుతున్నారు. గత 500 లేదా 1000 ఏళ్లలోనూ ఇదే అత్యంత బలమైన ఎల్ నినోగా నిలిచే అవకాశముందని అభిప్రాయపడ్డారు. మరికొన్ని ఇతర వాతావరణ సంస్థలు మెట్ ఆఫీస్ లెక్కల కన్నా బలమైన ప్రభావాన్ని అంచనా వేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు సగటు కన్నా 4 డిగ్రీలు పైనే ఉండొచ్చని చెబుతున్నాయి. అయితే, ఎన్‌వోఏఏ, ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) వంటివి, కాలానుగుణ అంచనాలు నిశ్చయాలు కాకుండా సంభావ్యతలను మాత్రమే వ్యక్తం చేస్తాయని హెచ్చరిస్తున్నాయి. అసాధారణ శక్తిమంతమైన సంకేతం కనిపిస్తున్నా, తుది తీవ్రత, ప్రాంతీయ ప్రభావాలు గరిష్ఠస్థాయికి చేరుకునే కొద్దీ మరింత స్పష్టమవుతాయి.

సముద్రంలో ఉష్ణోగ్రతల విస్తరణలో మార్పులు రావడం, గాలి ప్రవాహాల్లో తేడాలు రావడం ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో అనేక మార్పులు తీసుకొస్తాయి. ఏ రెండు ఎల్ నినో ఘటనలు ఒకే రకంగా ఉండవు. వాతావరణంపై దాని ప్రభావం మారుతూ ఉంటుంది. ఉదాహరణకు, ఎల్ నినో సంవత్సరాల్లో దక్షిణాసియాలో నైరుతి రుతుపవనాలు తక్కువ వర్షపాతాన్ని అందిస్తాయి. 2026లో ఇప్పటివరకు వర్షాలు సాధారణం కంటే తక్కువే నమోదయ్యాయి. గాలి ప్రవాహంలో వచ్చే మార్పులతో కరీబియన్, ట్రాపికల్ అట్లాంటిక్ ప్రాంతాల్లో తుపానుల ప్రభావం తగ్గనుంది. ట్రాపికల్ పసిఫిక్‌కి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావం అమితంగా ఉంటుంది. ఆస్ట్రేలియాలో కరవులు, కార్చిచ్చులు, పెరు, ఈక్వెడార్, దక్షిణ యూఎస్‌లో వరదలు సంభవించే ప్రమాదం ఉంది. ఈ ప్రభావం కేవలం వాతావరణానికే పరిమితం కాదు. పనామా కెనాల్ అథారిటీ, సెప్టెంబర్ తొలినాళ్ల నుంచి రోజువారీ నౌకా రాకపోకలపై పరిమితులు విధించనున్నట్టు ప్రకటించింది. గతంలో నౌకల రాకపోకలను పరిమితం చేయబోమని ఇచ్చిన హామీని వెనక్కి తీసుకుంటూ, దీర్ఘకాలం కొనసాగే ఎల్ నినో సీజన్ నీటిమట్టాలను తగ్గించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇది ప్రపంచ వాణిజ్యంపైనా ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్ నినో సమయంలో సముద్రం నుంచి అధిక మొత్తంలో వాతావరణంలోకి వేడి విడుదల అవుతుందని, దీనివల్ల ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని మెట్ ఆఫీస్ క్లైమేట్ సైంటిస్ట్ డాక్టర్ నిక్ డన్‌స్టోన్ అన్నారు. శీతాకాలం తర్వాత ఈ ప్రభావం అధికంగా ఉంటుందని చెప్పారు. కాబట్టి, 2024ను మించి 2027 అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు చేసే ఏడాదిగా రికార్డు సృష్టించనుందని, పారిశ్రామిక యుగానికి ముందున్న సగటు కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ మించిన మరో సంవత్సరంగా తాత్కాలికంగా నిలువనుందని డాక్టర్ నిక్ వెల్లడించారు. ఇప్పటికే ఆహార భద్రత కొరవడిన దేశాల్లోని కోట్లాది ప్రజల జీవితాలను ఎల్ నినో మరింత ఛిద్రం చేయగలదని ఆగస్టు తొలినాళ్లలో ఐరాసకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. ఇది కేవలం ఒక సహజ వాతావరణ చక్రం మాత్రమే అయినా, ఇప్పటికే వేడెక్కిన ప్రపంచంలో దీని రాక, రికార్డు ఉష్ణోగ్రతలను, విధ్వంసకర తీవ్ర వాతావరణ పరిస్థితులను మరింత సంభావ్యం చేస్తోంది. దీర్ఘకాలిక మానవ ప్రేరిత వాతావరణ మార్పులపైనే ఇలాంటి సహజ హెచ్చుతగ్గులు తోడవుతున్నప్పుడు, ప్రపంచం తక్షణమే ఆహార భద్రత, నీటి వనరుల నిర్వహణ, విపత్తు సన్నద్ధత వంటి అంశాలపై సమన్వయంతో కూడిన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ■



ఒక్కరే మారాలని ఆశించే బంధం, ఒంటి రెక్కతో ఎగరాలనుకునే పక్షిలా అలసిపోతుంది. "నాదే తప్పు" అని ఇద్దరి హృదయాలు ఏకకంఠంతో పలికినప్పుడే, ప్రేమ వెన్నెలలా విరబూస్తుంది. బాధ్యత వహించడం అంటే ఓటమిని అంగీకరించడం కాదు, అనుబంధాన్ని గెలిపించడం. వాదనలో నెగ్గి, మనసును కోల్పోవడం కంటే - మౌనంగా చేయి చాచి, బంధాన్ని దగ్గరకు తీసుకోవడమే నిజమైన విజయం. ఇద్దరూ వంగినప్పుడే వంతెన నిలబడుతుంది.


-మహాదేవ

## వింతల్లో వింతలు

# పిజ్జా పిచ్చితో పోలీసుల పంజా!



పోలాండ్‌లోని షెట్జిన్‌కు చెందిన 23 ఏళ్ల యువకుడు, వింత పిజ్జా ప్రాంక్‌తో ఏకంగా ఎనిమిదేళ్ల జైలుశిక్షను ఎదుర్కోబోతున్నాడు. దేశవ్యాప్తంగా వందలాది అపరిచితుల చిరునామాలకు తన పేరుతో కాకుండా, తనకే తెలిసిన బాధితుల వ్యక్తిగత సమాచారంతో పిజ్జా ఆర్డర్లు పెట్టడం ఇతడి పని. కేవలం ఆర్డర్లు మాత్రమే కాదు, మైనర్‌ను కిడ్నాప్ చేస్తానని, కార్యాలయాలను తగలబెడతానని, కావాలనే రోడ్డు ప్రమాదాలు సృష్టిస్తానని బెదిరించే సందేశాలు కూడా జోడించడంతో బాధితులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక సందర్భంలో అయితే, ఏకంగా 300 పిజ్జాలకు ఆర్డర్ పెట్టగా, దాని విలువ 37,000 జ్లోటీలు (సుమారు రూ.8.7 లక్షలు) దాటింది! కొన్ని రెస్టారెంట్లు ఈ ఆర్డర్లను సకాలంలో సిద్ధం చేయలేక రద్దు చేసుకోగా, మరికొన్ని మాత్రం భారీ నష్టాలను చవిచూశాయి. పోలాండ్ సైబర్‌క్రైమ్ నిరోధక బ్యూరో అధికారులు అతని ఇంటిపై దాడి చేసి, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వెంటాడటం, గుర్తింపు మోసం, ఆర్థిక నష్టం కలిగించడం వంటి ఆరోపణలపై అరెస్టయిన అతని అసలు ఉద్దేశం ఏమిటో మాత్రం ఇప్పటికీ దర్యాప్తు అధికారులకు అంతుచిక్కడం లేదు.




# ఇరుముడి నిలిపివేతపై ప్రేక్షకుల ఆందోళన

నారాయణపేట జిల్లా మక్తల్‌లో స్థానిక వెంకటరమణ థియేటర్ వద్ద బుధవారం ఉదయం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో ఆసక్తిగా తిలకించాలనుకున్న రవితేజ 'ఇరుముడి' చిత్రాన్ని ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అకస్మాత్తుగా నిలిపివేయడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన ప్రేక్షకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ థియేటర్ గేటు ఎదురుగా బైఠాయించి పెద్దఎత్తున ధర్నా చేపట్టారు. గత రెండు రోజులుగా ఈ సినిమా కోసం జనం భారీగా పోటెత్తుతున్నారు. తమ సొంత పనులను సైతం పక్కన పెట్టి థియేటర్‌కు చేరుకుంటున్నప్పటికీ, టికెట్లు దొరక్క నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రేక్షకులు వాపోయారు. కనీసం నేడైనా సినిమా చూసే అవకాశం ఉంటుందని ఆశతో వస్తే, ప్రదర్శన రద్దు చేశారన్న వార్త వారిని నిరుత్సాహానికి గురిచేసింది. అవసరమైతే నేలపై కూర్చుని లేదా నిలబడి అయినా సినిమా చూస్తామని, ఎంతటి రద్దీనైనా భరిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ హఠాత్ పరిణామంతో స్థానికంగా కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# మరో మాఫియా డాన్ కథ యశ్ 'టాక్సిక్' మూవీ

'కేజీఎఫ్' ఫ్రాంచైజీ తర్వాత ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన అంచనాలతో బుధవారం విడుదలైన యశ్ కొత్త చిత్రం 'టాక్సిక్'. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన గంగా (నయనతార), రాయ్ (యశ్) అక్కాతమ్ముళ్లు. తమ్ముడిని ప్రాణంగా చూసుకునే గంగ, తన తమ్ముడిని గోవా నేరసామ్రాజ్యానికి అధిపతిగా చూడాలనుకుంటుంది. అందుకోసం స్థానిక మాఫియా డాన్‌తో చేతులు కలపగా, రాయ్ ఆ గ్యాంగ్‌లోనే కీలక వ్యక్తిగా ఎదుగుతాడు. అయితే, మాఫియా డాన్ కూతురు రెబెక్కా (తారా సుతారియా), మరోవైపు సర్కస్‌లో పనిచేసే నాడియా (కియారా అద్వానీ)ల రాకతో రాయ్ జీవితంలో అనూహ్య మలుపులు తిరుగుతాయి. నాడియా గర్భవతి కావడం, పరిస్థితుల ప్రభావంతో ఆ మాఫియా డాన్ రాయ్ చేతిలో హత్యకు గురికావడం కథను వేగవంతం చేస్తుంది. శత్రువుల కుట్రల వల్ల నాడియా చేతిలోనే అక్క గంగ దారుణంగా హత్యకు గురవడంతో... రాయ్ తన ప్రియురాలిని క్షమించాడా? అక్క కోరిక ప్రకారం గోవా డోన్‌గా ఎలా మారాడు అనేదే మిగతా కథ. 'కేజీఎఫ్'లో అమ్మ సెంటిమెంట్ ఎలాగో, ఇందులో 'అక్క సెంటిమెంట్' ప్రధాన బలమని చెప్పవచ్చు. ప్రథమార్థం కాస్త సాధారణ మాఫియా డ్రామాగా సాగినా, ద్వితీయార్థంలో వచ్చే మానసిక సంఘర్షణ, మలుపులు ఆడియన్స్‌కు కొత్త అనుభూతినిస్తాయి.



అయితే, కథ కంటే కూడా దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ యాక్షన్, వైలెంట్ ఎలిమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. నరకాలు, రక్తపాతం, ఇంటిమేట్ సీన్లు ఎక్కువగా ఉండటంతో ఇది కుటుంబ ప్రేక్షకులకు అంతగా సరిపడదు. యశ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంలో రఫ్ అండ్ టఫ్ లుక్‌లో మెప్పించగా, నయనతార అక్కగా తన యాక్షన్ సీక్వెన్సులతో ఆకట్టుకుంది. కియారా భావోద్వేగ పాత్రలో ఒదిగిపోగా, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ పాత్రలు గ్లామర్‌కే పరిమితమయ్యాయి. సాంకేతికంగా 'టాక్సిక్' టాప్ నోచ్‌లో ఉంది. రవి బస్రూర్ నేపథ్య సంగీతం, ఛాయాగ్రహణం సినిమాను వేరే లెవల్‌కి తీసుకెళ్లాయి. నిర్మాతలు పెట్టిన ప్రతి పైసా తెరపై కనిపిస్తుంది. కథనం కాస్త సంక్లిష్టంగా ఉండటం, మాస్ ఎలిమెంట్స్ మితిమీరడం మినహా.. యాక్షన్ ప్రేమికులకు, యశ్ అభిమానులకు ఈ చిత్రం విజువల్ ఫీస్ట్‌లా నిలుస్తుంది.

# బికినీతో రక్షాబంధన్ యాడ్

## సోషల్ మీడియా నుంచి తొలగింపు

ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ 'గీవా' ఇటీవల విడుదల చేసిన రక్షాబంధన్ ప్రకటన సోషల్ మీడియాలో తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ యాడ్ సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే, పలువురు నెటిజన్లు మరియు కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. హిందూ సంప్రదాయాలను, పవిత్రమైన రక్షాబంధన్ పండుగను తప్పుగా చిత్రీకరించేలా ఈ ప్రకటన ఉందంటూ వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. పండుగ పవిత్రతకు భంగం కలిగించేలా యాడ్ కంటెంట్ ఉందంటూ బ్రాండ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో వ్యతిరేకత పెరగడంతో అప్రమత్తమైన 'గీవా' యాజమాన్యం తక్షణమే స్పందించింది. వివాదాస్పదమైన ఆ ప్రకటనను అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు, మీడియా మాధ్యమాల నుంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ వివాదంపై వివరణ ఇస్తూ జీవా సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగలపై మాకు అత్యంత గౌరవం ఉంది. ఎప్పుడూ కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగలను ఆనందంగా జరుపుకోవడాన్ని నమ్మే మా బ్రాండ్, ఈసారి ఆ ఆనందాన్ని పెంపుడు జంతువులకు కూడా విస్తరించాలనే మంచి ఉద్దేశంతో ఈ కాన్సెప్ట్‌ను రూపొందించాము. అయితే, మా తాజా ప్రకటన సమాజంలోని కొన్ని వర్గాల మనోభావాలను అనుకోకుండా గాయపరిచినట్లయితే, అది మా ఉద్దేశం కానే కాదు. అందరి మనోభావాలను, నమ్మకాలను గౌరవిస్తూ ఆ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నాము అని సంస్థ స్పష్టం చేసింది.




# సుహాస్ విలన్‌గా సముద్ర నేపథ్య కథ

కోలీవుడ్ నటుడు సూరి హీరోగా, టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ విలన్ పాత్రలో నటిస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'మండాడి'. సముద్రం నేపథ్యంలో రాబోతున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను 'సెల్ఫీ' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహిస్తుండగా, ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. తమిళనాడులోని తీర ప్రాంతాలకు చెందిన సాంప్రదాయ బోట్ రేస్ పోటీల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సముద్రం నేపథ్యంలో సాగే హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇందులో సూరి సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, తెలుగు నటుడు సుహాస్‌తో పాటు ప్రముఖ నటుడు సత్యరాజ్, రవీంద్ర విజయ్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ చాలా ఇంప్రెస్సివ్‌గా ఉంది. ఈ సినిమా కోసం హీరో సూరితో పాటు నటుడు సుహాస్ ఎలాంటి బాడీ డబుల్స్ లేకుండా సముద్రంలో రిస్కీ యాక్షన్ సన్నివేశాలు, బోట్ రేస్ సీక్వెన్స్‌లలో చాలా కష్టపడి నటించినట్లు తెలుస్తుంది.







# ది వీవాన్ టీజర్ విడుదల

బాలీవుడ్ హ్యాండ్సమ్ హీరో సిద్దార్థ్ మల్హోత్రా స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది వీవాన్'. దీపక్ మిశ్రా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి అరుణాభ్ కుమార్ కథను అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు బాలాజీ మోషన్ పిక్చర్స్ ది వైరల్ ఫీవర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాయి. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే.. సూర్యాస్తమయం తర్వాత ఎక్కడికి వెళ్లడం నిషిద్ధమో.. కథ అక్కడి నుంచే మొదలవుతుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఎవరైతే రాత్రి సమయంలో ఆ అడవిలోకి వెళ్తారో వారు తిరిగి రారనే ఒక దట్టమైన చీకటి శక్తి, రహస్యాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇందులో సిద్దార్థ్ మల్హోత్రా ఇప్పటివరకు చూడని సరికొత్త యాక్షన్ అవతార్‌లో కనిపించగా, ఆయనకు ఆ అడవికి మధ్య ఏదో గూఢమైన సంబంధం ఉందని తమన్నా పాత్ర చెబుతుంది. టీజర్ చివర్లో వచ్చే విజువల్స్ దైవిక శక్తులు మరియు పురాణాల నేపథ్యాన్ని గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ చిత్రంలో సిద్దార్థ్, తమన్నాలతో పాటు సునీల్ గ్రోవర్, మనీష్ పాల్, శ్వేతా తివారీ మరియు అనూప్ సోని తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# రోమాంచకం ట్రైలర్ విడుదల

టాలీవుడ్ అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సమర్పణలో, 'మేమ్ ఫేమస్' చిత్రం ద్వారా యూత్‌లో విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా సినిమా 'రోమాంచకం' . భద్రకాళి పిక్చర్స్ మరియు ప్రణయ్ రెడ్డి వంగా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వేణుగోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ ప్రభాస్ సరసన అనంతిక సానిల్‌కుమార్ కథానాయకిగా నటిస్తుండగా, వాసుకి వైభవ్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 3న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతుండగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కేవలం సాధారణ ప్రేమకథా చిత్రంగా కాకుండా, నేటి ఆధునిక కాలంలోని డేటింగ్ యాప్స్, రిలేషన్‌షిప్స్ మరియు ఊహించని మలుపులతో కూడిన యూత్ ఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే స్పష్టమవుతోంది. ట్రైలర్‌లో సుమంత్ ప్రభాస్ తనదైన తెలంగాణ నేటివిటీ యాసతో పాటు, తన మార్క్ కామెడీ అండ్ ఎనర్జిటిక్ నటనతో మరోసారి యువతను ఆకట్టుకునేలా కనిపించారు. మొదట ఎంతో సరదాగా, క్యూట్‌గా సాగే ఈ లవ్ స్టోరీ ఆ తర్వాత ఇంటెన్స్ ఎమోషన్స్, ఊహించని గొడవలు మరియు ఉత్కంఠభరితమైన మలుపులతో ఎలా సాగిందనే అంశాలను ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రానికి ప్రెజెంట్‌గా వ్యవహరిస్తుండటంతో, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com